వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 14, మే, 2023 | 16 పేజీలు



# నేడు మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన



2 లో..

*భూపాలపల్లిరూరల్, మే13, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆదివారం భూపాలపల్లి నియోజక వర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. చెల్పూర్‌లో మిల్లెట్ ప్రోసెసింగ్ యూనిట్, కమలాపూర్ గ్రామంలో హెచ్‌డిఎఫ్‌సి సిఎస్‌ఆర్ ప్రాజెక్టు, పట్టణంలో సఖి కేంద్రం భవనంను ప్రారంభిస్తారు. ఆర్అండ్‌బి అతిథి గృహంలో అంబులెన్స్‌ను భూపాలపల్లి నియోజక వర్గ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డితో కలసి ప్రారంభించటం జరుగుతుందని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరు కావాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి తెలిపారు.

# మేడారంపై నిర్లక్ష్యమెందుకో ...?

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

భక్తుల కోరికలు తీర్చే సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల మహాజాతరపై నిర్లక్ష్యమెందుకో అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి మాఘశుద్ధ పాడ్యమి 21,22,23,24 తేదీలలో నిర్వహించనున్నట్లు పూజారులు జాతర తేదీలను ప్రకటించిన విషయం విధితమే. తెలంగాణ ప్రాంతంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా ప్రతి రోజు భక్తులు వేలాదిగా తరలి వస్తున్నారు. శుక్ర, శని, ఆదివారాలలోనే కాకుండా ప్రతి రోజు కూడా వాహనాలలో తరలి వస్తూ మేడారాన్ని సందర్శిస్తున్నారు. పొరుగు రాష్ట్రాల భక్తులకే అధికంగా వస్తున్నారు. గద్దెల ప్రాంతమే కాకుండా జాతర పరిసరాలలో కూడా భక్తులు విడిది చేస్తూ వంట వార్పు చేసుకుంటున్నారు. గద్దెల చుట్టూ రోడ్లన్ని భక్తుల వాహనాలతో నిండిపోతున్నాయి. సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.





- జాడలేని అధికారుల సమీక్షల నివేదికలు
- ప్రభుత్వం నిధులు మంజూరు చేసేదెప్పుడో ..?
- 9 నెలల ముందుగానే తేదీలను
- ప్రకటించిన పూజారులు
- జాతర ఊసెత్తడమే లేని అధికారులు
- రాను రాను తగ్గుతున్న జాతర నిధులు
- రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీ
- మేడారం వైపు కన్నెత్తి చూడని అధికారులు

**-సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న భక్తులు**

జాతర పరిసరాల్లో సౌకర్యాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల నిండా చెత్తా చెందారం పేరుకుపోయి ఉంటుంది. త్రాగునీటి సమస్య ఉండడంతో భయట నుండి త్రాగునీటిని తీసుకువచ్చి దాహం తీర్చుకుంటూ వంటవార్పు చేసుకుంటున్నారు. భక్తులకు విడిది చేసే సౌకర్యం లేక చెట్ల కిందనే విడిది చేస్తున్నారు. ప్రతి రోజు తరలివస్తే భక్తులతో పరిసర ప్రాంతాలు నిండుతున్నాయి. పారిశుద్ధ్య లోపం వల్ల భక్తులు అవస్థలు పడుతున్నారు.

2 లో..

వివరాలు 2 లో..

# ఉష్ణమే కదా అని ఊరుకుంటే ప్రాణాలను హరిస్తుంది



2 లో..

-వేసవిలో విజృంభించే వ్యాధులు, ఆరోగ్య సమస్యలు వాటికి తీసుకో వాల్సిన జాగ్రత్తలు నివారణ మార్గాలు

*వరంగల్, ప్రభాతవార్త*

ఈ సంవత్సరం ఎండలు భగభగ మండుతున్నాయి బానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు ఉష్ణమే కదా అని ఊరుకుంటే అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. కాబట్టి వేసవిలో సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది.సాధారణంగా ఎండాకాలం రాగానే కేవలం ఉష్ణోగ్రతలు బాగా పెరిగిపోయి ఇబ్బందులు తలెత్తుతాయని భావిస్తుంటాం. కానీ కేవలం వేడి పెరగడమే కాకుండా పలు రకాల వ్యాధులు, ఆరోగ్య సమస్యలు కూడా విజృంభిస్తుంటాయి.

# ఈదుల్లో నీరా జాతర

-ఔషధ గుణాలు కలిగిన ఆరోగ్య ప్రధాయిని నీరా

-బార్లు, బీర్లకు దూరం, నీరా వైపు యువత ఆకర్షణ



*జనగామ, ప్రభాతవార్త*

తెలంగాణలో అబ్కారీ శాఖ నీరా కేఫ్‌లను ఏర్పాటు చేయనున్న తరుణంలో యువతలో దీనిపై క్రేజి ఏర్పడింది. యువత ఒకప్పుడు పబ్బుల్లో, బార్లలో వేడుకలు జరుపుకునే పద్దతి స్వస్తి పలికి తాటి, ఈత వనాల్లోకి మారారు. దీనికి కారణం అహ్లాదకరమైన వాతావరణం ప్రకృతి రమణీయత మధ్యన తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆనందాన్ని పొందుతున్నారు. ఇది ఆరోగ్యానికి హాని చేయకపోవడం మరో కారణం.. యువత వారి జీవితాల్లో జరుపుకునే ఆనందోత్సాహాలను తమ స్నేహితులతో కలిసి ప్రకృతి రమణీయత మధ్యనే జరుపుకోవడానికి ఇష్టపడుతున్నారు.

# మేడారంపై నిర్లక్ష్యమెందుకో ...?

తాడ్వాయి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :**భక్తుల కోరికలు తీర్చే సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల మహాజాతరపై నిర్లక్ష్యమెందుకో అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి మాఘశుద్ధ పాడ్యమి 21,22,23,24 తేదీలలో నిర్వహించనున్నట్లు పూజారులు జాతర తేదీలను ప్రకటించిన విషయం విధితమే. తెలంగాణ ప్రాంతంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా ప్రతి రోజు భక్తులు వేలాదిగా తరలి వస్తున్నారు. శుక్ర, శని, ఆదివారాలలోనే కాకుండా ప్రతి రోజు కూడా వాహనాలలో తరలి వస్తూ మేడారాన్ని సందర్శిస్తున్నారు. పొరుగు రాష్ట్రాల భక్తులకే అధికంగా వస్తున్నారు. గద్దెల ప్రాంతమే కాకుండా జాతర పరిసరాలలో కూడా భక్తులు విడిది చేస్తూ వంట వార్పు చేసుకుంటున్నారు. గద్దెల చుట్టూ రోడ్లన్ని భక్తుల వాహనాలతో నిండిపోతున్నాయి. సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. గద్దెల ప్రాంతంలో భక్తులతో నిండిపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

**-సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న భక్తులు**

జాతర పరిసరాల్లో సౌకర్యాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల నిండా చెత్తా చెందారం పేరుకుపోయి ఉంటుంది. త్రాగునీటి సమస్య ఉండడంతో భయట నుండి త్రాగునీటిని తీసుకువచ్చి దాహం తీర్చుకుంటూ వంటవార్పు చేసుకుంటున్నారు. భక్తులకు విడిది చేసే సౌకర్యం లేక చెట్ల కిందనే విడిది చేస్తున్నారు. ప్రతి రోజు తరలివస్తే భక్తులతో పరిసర ప్రాంతాలు నిండుతున్నాయి. పారిశుద్ధ్య లోపం వల్ల భక్తులు అవస్థలు పడుతున్నారు.

**-మేడారం వైపు కన్నెత్తి చూడని అధికారులు**

మహాజాతర సమీపిస్తున్నప్పటికి ఆయా శాఖల అధికారులు మేడారం వైపు కన్నెత్తి చూడడం



లేదు. మహాజాతర సందర్భంగా భక్తులతో రోడ్లన్ని కిక్కిరిసి పోతుంటాయి. రోడ్డు వెడల్పు లేకపోవడంతో భక్తులు జాతర సమయంలో ట్రాఫిక్ జాం ఏర్పడి ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రోడ్డు వెడల్పు చేయాలని స్థానిక సమ్మక్క సారలమ్మ పూజారులు జాతర సమీక్ష జరిగినప్పుడెల్లా మంత్రుల దృష్టికి తీసుకుపోతున్నారు. అయినప్పటికి పూజారులు తెలిపిన సమస్యలను ఈ చెవితో విని ఆ చెవితో వదులుతున్నారని పూజారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిలకలగుట్ట నుండి సమ్మక్క దేవతను గద్దెలకు తరలించే సమయంలో రోడ్డు వెడల్పు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా పసరా నుండి ప్రైవేటు వాహనాలలో భక్తుల రద్దీ పెరుగుతుంది. జంపన్న వాగు నుండి గద్దెల వరకు రోడ్డు ఇరుకుగా ఉండడంతో భక్తులు అవస్థలు పడుతూ వాహనాలకు ఆటంకం ఏర్పడుతుంది. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను ట్రాఫిక్ జామ్ లేకుండా ఏర్పాటు చేసినప్పటికి అంతంత మాత్రంగానే నెలకొంటుంది. అదేవిధంగా ఆర్టీసీ వై.జంక్షన్‌లో బస్సుల ద్వారా దిగిన భక్తులు జంపన్నవాగుకు పుణ్యస్నానాలు చేసేందుకు ఎడ్డిగూడెం రోడ్డు మీదుగా వెళ్తుంటారు. ఈ రోడ్డు కూడా వెడల్పు లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు.

**-పట్టింపులేని ఎండోమెంట్ అధికారులు**

మహాజాతర సందర్భంగానే కాకుండా ప్రతి రోజు తరలివస్తున్న భక్తులతో గద్దెల పరిసరాలు నిండిపోతున్నాయి. గద్దెల వద్ద సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు దేవాదాయ శాఖ అధికారులు స్థానికంగా ఉండడం లేదు. దీంతో భక్తులు అవస్థలు పడుతున్నారు. దేవాదాయ శాఖ ద్వారా చేపట్టాల్సిన పనులు తూ .. తూ .. మంత్రంగానే ఉంటున్నాయి. ప్రతి సారి కూడా చేపట్టాల్సిన పనులను పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు పోయినప్పటికి ఫలితం లేకుండా పోతుం



దంటున్నారు. దేవతల దర్శనం సమయంలో భక్తుల పెరుగుతుందని, ఎండోమెంట్ అధికారులు మేడారంలోనే ఉండవలసిందిగా పూజారులు పదే పదే సూచిస్తున్నారు. పూజారుల సూచనలు పట్టించుకోకుండా ఎండోమెంట్ ఈవో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దేవాదాయ శాఖ సిబ్బందిని ఇక్కడ ఉంచకుండా చేస్తున్నారని అంటున్నారు. ఇద్దరు లేక ముగ్గురు మాత్రమే ఇబ్బంది ఉంటున్నారని ఎవరైనా వీఐపీలు వచ్చిన యెడల దేవాదాయ శాఖ అధికారులు లేకపోవడంతో ఒక్కలిద్దరితోనే సరిపెట్టుకోవాల్సి వస్తుందని పూజారులు అంటున్నారు. జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## తాల్లు, ఈదుల్లో
# నీరాజాతర

జనగామ, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**ఇది అన్ని కాలాల్లోనూ లభించే ప్రకృతి సిద్ధమైన, సహజమైన సురాపానం, తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల జిల్లాలో ఉన్న అనేక గ్రామాల్లో ఉదయం, సాయంత్రం ఏ తాటి, ఈత తోపుల్లో చూసిన జన సందోహం జాతరలా కనిపిస్తోంది. ముఖ్యంగా తాటివనాలు ఎక్కువగా ఉన్న పెద్దంపేట్, సుద్దాల భీమారంలలో ఉదయం నుంచి మొదలుకొని సాయంత్రం వరకు కళ్ళు మండువాలు దగ్గర సందడి కనిపిస్తుంది. బయట దొరికే బ్రాండి, బీస్కీల కంటే ధర తక్కువ అయ్యేది ఇక్కడే అదే విధంగా ప్రకృతి ఒడిలో సేద తీరే అవకాశం ఉండడంతో పాటు ఈ పానీయం ఆరోగ్యానికి రక్షణగా తాటికల్లు నిలుస్తామని మన పూర్వీకులు నుండి వస్తున్న మాట. మద్యపానం ఆరోగ్యానికి హాని కలిగిస్తుందనే భావనతో తాటి, ఈత కల్లుకు రోజురోజుకి ఆదరన పెరుగుతుంది. యువత తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రకృతి సిద్ధంగా లభించే కమ్మని కల్లుతో సేద తీరుతున్నారు.

**-అనేక వ్యాధులను సంజీవనిగా పనిచేస్తుంది..**

ఇది జీర్ణకోశ వ్యాధులకు, కిడ్నిలో రాళ్ల ఏర్పడ్డ వారికి ఖచ్చితంగా పనిచేస్తుందని మన పెద్దలు సెలవిస్తున్నారు. పచ్చకామర్లు వచ్చిన అమ్మవారు పోసిన తెల్లకల్లు తాగించాలని డాక్టర్లు సైతం చెడుతున్నారంటే అతియోశక్తి కాదు, క్రమం తప్పకుండా తాగితే శరీరంలో ఉండే వేడిని తగ్గిస్తుందని ఇప్పటికి పెద్దలు చెబుతారు. అనేక ఆయుర్వేద మందుల్లో కొని తీసుకోవాలని వైద్యులు సూచిస్తారు. పోద్దాటి, పండుతాటి సహజ సిద్ధమైన కల్లు బాలింతలకు ఆరోగ్యాన్ని ఇస్తుందని డాక్టర్లు సెలవిస్తున్నారు.

**-అన్ని కాలాల్లో లభించే సురాపానం..**

తాటికల్లు అన్ని మాసాలు లభిస్తుంది. ఒక్కో కాలంలో దీనిని ఒక్కో విధంగా పిలుస్తారు. నాపతాల్లుగాను, పరుపుతాల్లుగాను, పండుతాల్లుగాను వ్యవహరిస్తారు. డిసెంబర్ నుండి మార్చి నెల వరకు పోద్దాటి కల్లు పారుతుంది. ఈ సమయంలో గౌడలకు ఎక్కువ ఆదాయం సమకూరుతుంది. ఈ కల్లు అందరూ చాలా ఇష్టంగా తాగుతారు. ఏప్రిల్ నుండి జూలై వరకు పండుతాలు పారుతాయి. ఈ సమయంలో కూడా ఎక్కువ మొత్తంలో కల్లా అమ్ముడుపోయి గీత కార్మికులు ఆర్థికంగా నిలదొక్కుంటారు.

**-సుర అంటే కీటకాలకు పక్షులకు కూడా ఇష్టమే...**

చెట్టుపై పారుతున్న సురను తుమ్మెదలు, చిలుకలు గెరువంకలు, అనుక రకాల కీటకాలు ఎంతో ప్రియంగా ఆస్వాదిస్తాయి. హిందూ సాంప్రదాయంలో అనేక పండుగలో దీనిని సేవిస్తారు, ఈ సురను దేవతామూర్తులకు నైవేధ్యంగా వాడుతారు. ఋషులు, మునులు ఆహారం లభించని సమయాల్లో ఈ సురను సేవించి వాళ్ళని నానుడి. సురగా ఉన్నప్పుడు తాగితే ఏ హాని ఉండదు. చెట్టుపై నుండి విప్పిన తర్వాత కొన్ని గంటలకు అది కల్లుగా మారుతుంది.

## ఊష్ణమే కదా అని ఊరుకుంటే
# ప్రాణాలను హరిస్తుంది

వరంగల్, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**ఎండాకాలంలో ఆస్తమా మరింత ఎక్కువగా ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా ఆస్తమాతో బాధ పడుతున్న పిల్లలకు సమస్య తీవ్రతరం అవుతుంది. వేసవి కాలంలో గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉండడం వల్ల సూక్ష్మజీవులు, ఫంగస్ వంటివి ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. ఇక ఎండకాలంలో గాలిలో చేరే కాలుష్యం ఎక్కువ సేపు విస్తరిస్తూనే ఉంటుంది. ఈ కారణాలతో ఆస్తమా దాడి తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల ఆస్తమా బాధితులు వేసవి కాలమంతా తమ వెంట ఆస్తమా ఉపశమన ఔషధాలు తప్పనిసరిగా ఉంచుకోవాలి. వీలైనంత వరకు కాలుష్యం, దుమ్ము ఎక్కువగా ఉండే ప్రదేశాలకు వెళ్లకపోవడం మంచిది.

**---విజృంభించే చర్మ సమస్యలు.....**

వేసివి కాలంఒల చర్మ సమస్యలు విజృంభించే అవకాశం ఎక్కువ. దీనికి రెండు కారణాలున్నాయి. వేడి నుంచి శరీరాన్ని రక్షంచడానికి అధికంగా చెమట విడుదల కావడం వంటివి ఒకటైతే..సూర్యరశ్మిలోని అతినీల లోహిత(యూవీ) కిరణాల కారణంగా చర్మంలోని కణాలు దెబ్బతినడం రెండో కారణం. చెమట అధికంగా విడుదల కావడం కారణంగా చర్మంపై తేమ ఎక్కువగా నిలిచి బ్యాక్టీరియా, ఫంగస్ విజృంభిస్తాయి. దీంతో ఇన్ఫెక్షన్లు వస్తాయి. ముందు నుంచి ఇన్ఫెక్షన్లతో బాధపడు తున్నావారికి..అవి మరింతగా పెరుగుతాయి. ఇక యూవీ కిరణాల కారణంగా దెబ్బతిన్న చర్మకణాలు కేన్సర్ కణాలుగా మారే అకాశం ఉంటుంది. దాని వల్ల చర్మ కేన్సర్ తలెత్తుతుంది. ఇది చివరికి తీవ్ర అనారోగ్యానికి దారి తీసే అవకాశమూ ఉంది.

**-శోభి మచ్చలతో మరింత బాధ....**

టినియా వర్సికలర్(శోభి మచ్చలు) సమస్య ఉన్నవారికి వేసవిలో ఈ బాధ మరింతగా పెరుగుతుంది. ఉష్ణోగ్రత పెరిగితే చర్మపై ఫంగస్ మరింత ప్రభావవంతంగా మారుతుంది.

## నేడు మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన

భూపాలపల్లిరూరల్, మే13, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆదివారం భూపాలపల్లి నియోజక వర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. చెల్పూర్‌లో మిల్లెట్ ప్రోసెసింగ్ యూనిట్, కమలాపూర్ గ్రామంలో హెచ్‌డిఎఫ్‌సి సిఎస్ఆర్ ప్రాజెక్టు, పట్టణంలో సఖి కేంద్రం భవనంను ప్రారంభిస్తారు. ఆర్అండ్‌బి అతిధి గృహంలో అంబులెన్స్‌ను భూపాలపల్లి నియోజక వర్గ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డితో కలసి ప్రారంభించటం జరుగుతుందని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరు కావాలని బిఆర్ఎస్ మండల అద్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి తెలిపారు.

# ఎన్నికలలో పోటీకి సిద్ధం

ఖానాపూర్, ప్రభాతవార్త :

ప్రభుత్వం ఎన్నికలలో గల్ఫ్ కార్మికుల కొరకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలం కావడం జరిగిందని గల్ఫ్ కార్మికులు పేర్కొంటున్నారు. దీంతో గల్ఫ్ కార్మికులు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఖానాపూర్ నియోజకవర్గం నుంచి నామినేషన్ వేయడానికి వ్యూహాలు పన్నుతున్నారు. గల్ఫ్ కార్మికులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు గత 9 సంవత్సరాలుగా అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యుల దృష్టిలో మోసం చేసిన పార్టీగా భావిస్తున్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీలు అయినా కాంగ్రెస్, బీజేపీ, వైఎస్ఆర్‌సిపి, బీఎస్పీ, ఇతర పార్టీలు ప్రజాక్షేత్రం నుంచి వెళ్లి పాదయాత్రలు, ఇతర కార్యక్రమాలు ఎంతగానో చేస్తూ ప్రజలను వారి దృష్టివైపు మళ్లించు కుంటున్నారు. కానీ గల్ఫ్ కార్మికుల భవిష్యత్తు ఎలా ఉండాలనో నిర్ణయించుకోండి అనే మాటతో గల్ఫ్ కార్మిక కుటుంబాలు ముందుకు వస్తు న్నాయి. ఖానాపూర్ నియోజకవర్గంలో బలమైన పార్టీలను ఎదుర్కొని కనీస ఖర్చులతో రాజకీయ అధికారం కోసం గల్ఫ్ కార్మికులు ఆలోచన చేస్తున్నారు. పసుపు బోర్డు తరహాలో గల్ఫ్ సంపూర్ణ ఎన్నారై పాలసీ సాధన కోసం ఎన్నికలను ఎత్తుగడగా ఉపయోగిస్తూ గల్ఫ్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గమైన ఖానాపూర్‌లో సరైన వ్యక్తిని చూసి నామినేషణ్ వేయాలని గల్ఫ్ వర్కర్స్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. గల్ఫ్ కారఇ్మకులు వారి ఎన్నారై పాలసీ సాధన కోసం గత కొన్ని సంవత్సరాల క్రితం పాదయాత్రలు చేసిన విషయం అందరికి తెలిసిందే. ఆ విషయాలను దృష్టిలో ఉంచుకుని కొంతమంది ప్రముఖులు ఇంటెలిజెన్స్ ద్వారా సర్వే నిర్వహించగా నియోజక వర్గంలో సుమారుగా 30 వేలకు పైచిలుకు వరకు గల్ఫ్ కార్మికుల కుటుంబాల ఓట్లు ఉండవచ్చని అంచనాలకు రావడం జరిగింది. తద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ లోని ఖానాపూర్ నియోజకవర్గం నుంచి గల్ఫ్ జిడబ్లుఎసి నాయకులు పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి.

**గల్ఫ్ కుటుంబాల ఓటు బ్యాంక్...**

నియోజకవర్గం నుంచి యూఏఈ, కత్తర్, ఒమాన్, బేరన్, సౌదీ, కువైట్ వంటి పలు గల్ఫ్ దేశాలకు వెళ్లి ఉపాధి పొందుతున్న వారు ఖానాపూర్ నియోజకవర్గంలో వేల సంఖ్యలో ఉన్నారు. వారి కుటుంబ సభ్యులను కలుపుకుంటే సుమారుగా 30 వేలకు దగ్గర్లో వారి ఓటుబ్యాంక్ ఉండే అవకాశం ఉంది. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి చివరి బడ్జెట్‌లోనూ ప్రభుత్వం నిధులు కేటాయించలేదు. పంజాబ్ రాష్ట్రంలో చనిపోయిన రైతులకఉ ఆర్థికసాయం చేసిన సీఎం కేసీఆర్ స్వరాష్ట్రంలో గల్ఫ్ మృతులకు ఎలాంటి సహాయం చేయలేక పోయారు. గల్ఫ్ సంక్షేమ బోర్డుతో పోలిన సమగ్ర ఎన్నారై పాలసీ సంక్షేమానికి ఏటా 500 కోట్ల రూపాయల బడ్జెట్ గల్ఫ్ మృతుల కుటుంబాలకు 5 లక్షల సాయం అనే ప్రధాన హామీలను సీఎం కేసీఆర్ విస్మరించారని కార్మికులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి 9 సంవత్సరాలు గడిచినా కార్మికులకు ఇప్పటి వరకు ఇచ్చినమాట నెరవేర్చకపోవడంతో గల్ఫ్ కార్మికులు గల్ఫ్ జేఏసీగా ఏర్పడి వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి నామినేషన్ వేసి పోటీచేసే ఆలోచనలో ఉన్నామంటున్నారు కార్మికులు.

**ఎన్ఆర్ఐ పాలసీనే ధ్యేయంగా అడుగులు వేస్తున్నాము**

– దొనికెని కృష్ణ జిడబ్ల్యుఎసి అధ్యక్షుడు

తెలంగాణ రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాల నుంచి జిడబ్ల్యుఎసి తరపున పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ప్రధాన పార్టీలను ఎదుర్కొన్ని విజయం సాధించే దిశగా గల్ఫ్ కార్మిక కుటుంబాలు కృషిచేయాలి. వచ్చే ఎన్నికల్లో కొన్ని స్థానాల నుంచి విజయం సాధించి అసెంబ్లీలో ఎన్నారై పాలసీని తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తాం.



# వరకట్న వేధింపులతో మహిళ ఆత్మహత్య

స్టేషన్‌ఘన్‌పూర్, మే13 ప్రభాతవార్త : మూడురోజుల క్రితం స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్‌లో గుర్తుతెలియని ఐదురోజుల పసి కందు మృతదేహం తేలిన సంఘటన మరువకముందే వరకట్న వేధింపులు, భర్త తనను అత్తారింటికి తీసుకపోవడంలేదనే మనస్థాపం చెందిన మహిళ అదే రిజర్వాయర్‌లోకి దూకి ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఏసీపీ డి.రఘుచందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రానికి చెందిన లింగాలఘణపురం పోలీస్ స్టేషన్‌లో పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ ఆరీఫ్ కుమార్తె అఫ్రిన్ (24)కు మండలంలోని చాగల్లు గ్రామానికిచెందిన సయ్యద్ సమీర్ అనే యువకునితో గత సంవత్సరం జూన్‌నెలలో వివాహం జరిగిందని, వివాహ సమయంలో సమీర్‌కు నాలుగున్నర లక్షల నగదు, పది తులాల బంగారం, మోటారుబైక్, నలభైతులాల వెండి కట్నంగా అందించడం జరిగిందని తలి దండ్రులు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. మూడు నెలలు వారి కాపురం సజావుగా సాగిందని, సమీర్ ఏపని చేయకుండా తిరుగుతూ అదనపు కట్నంకోసం అఫ్రిన్‌ను పదేపదే వేధింపులకు గురిచేస్తుండేవాడని, ఈవిషయమై చాగల్లు గ్రామసర్పంచ్ సమక్షంలో ఇరువురిపెద్దమనుషుల నడుమ పంచాయతీ కూడా చేసినట్లు తెలిపారు. సమీర్ తాను పోటీపరీక్షలకు సన్నద్ధం అవుతు న్నానని మూడునెలల తరువాత అఫ్రిన్‌ను తీసుకవెళ్లతానని చెప్పినట్లు తెలిపారు. అప్పటినుంచి అఫ్రిన్ తల్లిదండ్రుల వద్దనే



ఉంటుందని, మూడునెలలు గడిచినా తన భర్త తనను తీసుక పోవడానికి రానందున మనస్థాపం చెందిన అఫ్రిన్ గురువారం ఇంటినుంచి వెళ్లిపోయిందన్నారు. బంధువుల ఇంటికి వెళ్లిందనుకున్న తల్లిదండ్రులు వెతుకుతుండగా శనివారం ఘన్‌పూర్ రిజర్వా యర్‌లో ఓ మహిళ మృతదేహం వెలుగులోకి రావడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహం తమకూతురు అఫ్రిన్‌దేనని గుర్తించినట్లు తెలిపారు. మృత దేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఆస్పత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. మృతురాలు తల్లి దండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సయ్యద్ సమీర్‌పై వరకట్న వేధింపులపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, నింది తునిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఏసీపీ తెలిపారు.

# ఇసుకట్రాక్టర్ ఆటో ఢీకొని ముగ్గురికి గాయాలు



మరిపెడ, మే13, ప్రభాతవార్త
అతివేగంగా ఇసుకట్రాక్టర్ వచ్చి ప్యాసింజర్ ఆటోను ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన మున్సిపాలిటీ పరిధిలోని ఇండియన్ గ్యాస్‌గోదాం వద్ద శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఉమ్మడితానంచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని సపావట్ తండాకు చెందిన గిరిజనులు మరిపెడలోని వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని దర్శించుకొని తిరిగి ఆటోలో వెళ్తున్న క్రమంలో తానంచర్ల నుండి మాకుల గుడికి వెళ్లే క్రమంలో ఇండియన్ గ్యాస్ గోదాం వద్ద ఎదురుగా వస్తున్న ఇసుకట్రాక్టర్ ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలుకాగా నీల, గంగరాజుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మిల్లర్లు ధాన్యంలో కోతలు విధిస్తే సహించేది లేదు

**ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క**

ములుగు, మే 13, ప్రభాతవార్త :



రైతుల నుండి కొనుగోలు కేంద్రాలలో సేకరించిన ధాన్యం సిఎంఆర్ రైస్ మిల్లర్లు కోత విధిస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క అన్నారు. ములుగు మండలంలోని రాయినిగూడెం, సర్వాపూర్ గ్రామాలలో సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు రైతులు అమ్ముకోవాలని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. రైతుల ధాన్యాన్ని మిల్లర్లు కోత పెట్టినా, ఇబ్బందులకు గురిచేసినా సహించేది లేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, ములుగు పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, వైస్ చైర్మన్ మ ర్రి రాజు, సహకారం సంఘం డైరెక్టర్లు వేల్పూరి సత్యనారాయణ, భాగ్య, రమేష్, బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎండతీవ్రతకు ఆకులతో రక్షణ

చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త



రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇటీవలే కురిసిన అకాల భారీ వర్షాలతో ఉష్ణోగ్రతలు కాస్త చల్లబడ్డాయి. కాగా గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఉదయం 8గంటల నుండే సూర్యుడి రాకతో క్రమేనా వాతావరణం వేడెక్కుతుంది. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు సూర్యుని భగభగలతో జనజీవనం స్థంబించి పోతుంది. అధిక ఉష్ణోగ్రత నుండి తట్టుకునేందుకు ప్రజలు ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓ ద్విచక్ర వాహనదారుడు మధ్యాహ్న సమయంలో ఎండ నుండి రక్షణకు తలపై మోదుగు ఆకులు పెట్టుకొని వెళుతున్న సంఘటన ఆశ్చర్యాన్ని కలిగించింది. అత్యవసరమైన పని ఉంటే తప్పా సాదారణంగా ప్రజలు రోడ్లపైకి రావద్దని వచ్చిన తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## సీఎం క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, మే 13, ప్రభాతవార్త
ఈ నెల 15 నుండి 17 వరకు జరిగే సీఎం క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని కారుణ్యజ్యోతి హైస్కూల్ ప్రాంగణంలోని ఉదయం 8గంటలకు క్రీడలు ప్రారంభమై 11 గంటల లోపు జరుగుతాయని కబడ్డీ, కోకో, వాలిబాల్, రన్నింగ్ క్రీడలు నిర్వహించబడుతున్నాయని క్రీడలలో గెలుపొందిన వారికి ప్రశంస పత్రాలు అందజేయడంతో పాటు జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువతీ యువకులు పాల్గొని విజయవంతం చేయడంతో పాటు రాష్ట్ర స్థాయి వరకు వెళ్లి నగదును గెలుచుకోవచ్చని ఆయన సూచించారు.

# నేరాలు-దారుణాలు

## ఉరివేసుకుని ఆటోడ్రైవర్ ఆత్మహత్య

రఘునాథపల్లి, మే13 ప్రభాతవార్త :



ఉరివేసుకుని ఆటోడ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలకేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రానికి చెందిన కడారి నరసింహులు (30) అనే వ్యక్తి గత కొన్నిసంవత్సరాలుగా ఆటో నడుపుకుంటు జీవనం సాగిస్తున్నాడని, ఈ క్రమంలో రెండురోజులుగా ఇంట్లోనే ఉన్న నరసింహులు శనివారం ఉదయం ఆటో తీసుకుని వెళ్లి రఘునాథపల్లి గ్రామ శివారులోగల ఎస్ఎల్ గ్రూప్ వెంచర్ పక్కనగల మామిడి తోటలో సాయంత్రం మామిడిచెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. నరసింహులు మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని, మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తిమృతి

రఘునాథపల్లి, మే13 ప్రభాతవార్త :



గత పదిరోజుల క్రితం రఘునాథపల్లి మండలం కంచనపల్లి రోడ్‌లోని కాటమయ్య గుడి దగ్గర ద్విచక్రవాహనంను కారు ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన అన్నదమ్ములైన ప్రవీణ్, పవన్‌కు తీవ్రగాయాలు కాగా, వారిని 108 వాహనంలో హైదరాబాదన నిమ్స్ ఆస్పత్రికి తరలించి అక్కడి వైద్యులు చికిత్స చేస్తుండగా శనివారం ఉదయం మృతిచెందినట్లు తెలిపారు. పవన్ మృతిపట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అనుమానాస్పదంగా లారీడ్రైవర్ మృతి

మరిపెడ, మే13, ప్రభాతవార్త



అనుమానాస్పదంగా లారీ డ్రైవర్ మృతిచెందిన సంఘటన మండలంలోని గిరిపురం క్రాస్‌రోడ్డు సమీపంలోని సివిల్ సప్లై గోదాం వద్ద శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. దంతాలపల్లి మండలంలోని బీరిశెట్టి గూడెం గ్రామానికి చెందిన దొనికెన మురళి(55) లారీ డ్రైవర్‌గా వృత్తిని కొనసాగిస్తూ జీవనం గడిపెవాడు. ఈ క్రమంలోనే శనివారం గిరిపురం క్రాస్‌రోడ్డు సివిల్‌సప్లై గోదాం నుండి మరిపెడ బంగ్లాలోని గోదాంకు రేషన్ బియ్యాన్ని అన్‌లోడ్ చేయడానికి వెళ్లి గిరిపురం గోదాం వద్ద మృతిచెంది ఉండడంతో కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు మరిపెడ పోలీసులు కేసునమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చందూలాల్ జ్ఞాపకాలతో కన్నీరు పెట్టుకున్న మహిళలు

వెంకటాపూర్, మే 13, ప్రభాతవార్త :



వెంకటాపూర్ మండలంలోని వెళ్తర్లపల్లి క్రాస్ వద్ద మాజీ మంత్రి స్వర్గీయ చందూలాల్ జ్ఞాపకాలను గుర్తుచేసుకొని మహిళలు కన్నీరు పెట్టుకున్నారు. మాజీ మంత్రి కుమారుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డా. ప్రహ్లాద్ ఓ వివాహ కార్యక్రమానికి వెళ్లి వస్తుండగా మార్గ మధ్యంలోని వెళ్తర్లపల్లి క్రాస్ వద్ద వాహనాన్ని ఆపి స్థానిక మహిళలను పలకరించాడు. చందూలాల్ జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆయన లేకపోవడం బాధాకరమని కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ వెంట బిఆర్ఎస్ నాయకులు మునిగంటి నరేంద్ర చారి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పూర్వ వైభవానికి తొలిమెట్టు కర్ణాటక ఎన్నికల ఫలితాలు

## తూర్పులో మిన్నంటిన కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు




ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: ఇటీవల కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో భాగంగా శనివారం విడుదలైన ఎన్నికల ఫలితాల్లో 136 స్థానాలు గెలిచి కాంగ్రెస్ భారత మెజార్టీతో గెలుపొందిన నేపథ్యంలో మాజీ మంత్రివర్యులు, పిసిసి కొండ సురేఖ మురళీధర్‌రావు దంపతుల ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని



పోచమ్మమైదాన్ జంక్షన్ 22వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ సయ్యద్ వసీం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భాణా సంచా పేలుస్తూ మిఠాయిలు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వసీం మాట్లాడుతూ కర్నాటకలో బిజెపి కుట్రలు తిప్పికొట్టి అక్కడి ప్రజలు కాంగ్రెస్ పూర్వ వైభవానికి తొలిమెట్టు వేసారని ఇంత గొప్ప విజయాన్ని అందించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాభోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రెట్టింపు ఉత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో మరింత భారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ నల్లకొండ రమేష్, మీసాల ప్రకాష్, చిప్ప వెంకటేశ్వర్లు, బొట్ల ప్రసాద్, చిట్టి మల్ల శ్రీనివాస్, బత్తుల వినోద, దాసరి రాజేష్, మాడేడు నర్సన్న, ఖలీల్, ఎండి అప్జల్, ఎండి. జమీల్, సందీప్, సిద్దం రామ, ముద్దసాని రాధిక, శ్రీనివాస్, గిరిగాని పుష్ప, కూచన రవీందర్, సద్దెల లాజర్ కమల్, మహమ్మద్ సాజిత్, అక్తర్, దామెర సర్వేశం, తూర్పు కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కొండా అభిమానులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో జోరుగా రాజకీయ విన్యాసాలు

## సర్పంచ్ స్థానానికి సిదపడుతున్న పోటీదారులు

## రాత్రి వేళల్లో కలిసి కట్టుగా మంత నాలు

ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 13:




మండల కేంద్రంలో అధికార దాహం. తిరకముందే మళ్ళీ కొత్త రాజకీయాలు మొదలు పెడుతున్నారు 2024 లో పంచాయతీ ఎన్నికలు రాకముందే ఎల్కతుర్తి మండల కేద్రంలో సర్పంచ్ పదవి కోసం సీనియర్ నాచకులు మాజీ సర్పంచులు పొసైటీ డైరెక్టర్ల యువకులు సైతం పోటీలకు సిద్దపడుచున్నట్లు సమాచారం. ఈ వ్యవహార మంతా గ్రూపులుగా ఏర్పడి మంతనాలు చేస్తున్నట్లు సమాచారం. తెలుగు దేశం పాఠీన సీనియర్ బి.అర్.ఎస్ నాయకులు. రొందరు రాజకీయ నాయకులు సర్పంచి ఎన్ని కల్లో పోటీలకు సిద్ధ పడుచున్నట్లు సమాచారం. ఇదంతా యువకులను సీనియర్ సిటిజన్స్‌తో మంతనాలు జరుపు కుంట్టూ న్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఓటర్లు ను యువకులతో మాట్లాడగా ఎవ్వరూ సర్పంచికి నామినేషన్ వేసిన న్యాయా పరంగా దన్న వారికే గ్రామ పంచాయితీ అభివృద్ధి కోసమే ఓటు అని ఓటర్లు తెలియ చేస్తున్నారు. డింతాయని పలువురు ప్రజా ప్రతినిదులు తెలిపినప్పటికి సర్పంచి పదవి కోసం సీనియర్ లు కధం తోక్కుటకు సిద్ద పడు చున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది

# జేపీఎస్‌లను పర్మినెంట్ చేయాలి

## -దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీమద్దతు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

రాష్ట్ర వ్యాప్తంగా గత 16 రోజుల నుండి సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం లక్ష్మీనగరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, కార్యదర్శులతో వెట్టి చాకిరి చేయించుకుని ప్రభుత్వం వారిని పట్టించుకోకపోవడాన్ని ఆయన ఖండించారు. కరోనా సమయంలో గ్రామాలలోని కార్యదర్శులు అందించిన సేవలు మరువలేనివని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బైరెడ్డి సీతారామారావు, సీరపు అప్పలరెడ్డి, సంఘాల వెంకటేష్, లంకా శివకుమార్, కనుబుద్దిదేవా, కుర్సం మారయ్య, జిలకర్ర వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





**-బహుజన సమాజ్ పార్టీ మద్దతు :** జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు దుమ్ముగూడెం మండల బహుజన సమాజ్ పార్టీ మద్దతు తెలిపారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల సింహాద్రి, శనివారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ .. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలో బైరి సోని అనే జేపీఎస్ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని ఆమె మృతికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. బైరి సోని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జేపీఎస్‌లను రెగ్యులైజేషన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**-టిడిపి మద్దతు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జేపీఎస్‌ల విషయంలో బేషజాలకు పోకుండా పెద్ద మనస్సులో వారిని ఆదుకోవాలని వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని దుమ్ముగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**-జేపీఎస్‌లకు ప్రజాపంద మద్దతు :** జేపీఎస్‌ల న్యాయమైన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం త్వరిత గతిన పరిష్కరించి వారికి న్యాయం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేపీఎస్‌లు చేస్తున్న సమ్మెకు తమ పార్టీ పూర్తిగా మద్దతు తెలుపుతుందని ఆయన తెలిపారు. జేపీఎస్‌లతో వెట్టి చాకిరి చేయించి వారిని రాష్ట్ర ప్రభుత్వం హీనంగా చూస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, అర్జున్, బాబు, కన్నయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్కతుర్తిలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 13:



మండల కేంద్రంలో కర్ణాటక అసెంబ్లీ, అత్యధిక, స్థానాలు, గెలవడంతో కాంగ్రెస్ పాత్తీ శ్రేణులు బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు సుకినే సంతాజి ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్. భావుపేట. ఎంపిటిసి. ఇంద్రసేనారెడ్డి సర్పంచ్ దాట్ల రాముడు. యుప్పు మహేందర్. జోగి రెడ్డి శనిగర వెంకటేష్ పాక రమేష్. అద్దూరి కోయరయ్య. యూత్ మండల అధ్యక్షులు. హింగే శ్రీకాంత్ అంబాల శ్రీకాంత్ గొడిశాల నరేష్. గూడెల్లి నవేన్ అంబాల రమేష్. మండ. సుమన్. రాములు మొదలగువారు పాల్గొన్నారు.

# మండలంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడకలు

హసన్‌పర్తి ప్రభాతవార్త మే 13:



కర్ణాటక అసెంబ్లీ ఎలక్షన్ లో కాంగ్రెస్ ఘన విజయం సాధించినందుకు హసన్‌పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి. మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి, తంగేళ్ళ పెల్లి డివిజనన అధ్యక్షులు కనపర్తి, కిరణ్ కుమార్ మండల మహిళా అధ్యక్షురాలు జక్కర్యు. పూల (సర్పంచ్) మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు. చరణ్ తేజ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు. శ్రీనివాస్ రెడ్డి స్సీ సెల్ చైర్మన్ నంది పాక భాస్కర్ మండల స్సీ అధ్యక్షుడు రామంచ దయకర్ జిల్లా. ఉపాధ్యక్షులు బాల్నర్ిరి. శ్రీను డివిజన్ యూత్ అధ్యక్షుడు తాళ్లమధు మండల సీనియర్ నాయకులు పుల్లా జన్ను. రవీందరన వెంకటస్వామి. మైపాల్ రెడ్డి జున్ను రమేష్. సుధాకర్. రాంరాజు చంటి రెడ్డి. భరత్ , అశోక్ రాజీవ్ గాంధీ. మైఖేల్, నరేష్, రాజు, తదిపర్లు పాల్గొన్నారు.

# జీపీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలి

**-పంచాయతీ కార్యదర్శి బైరి సోని ది ప్రభుత్వ హత్య**

**- కేయూ విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**



*ఎడ్యుకేషన్ కేయూ, మే12 ప్రభాతవార్త :*
జీపీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని, పంచాయతీ కార్యదర్శి బైరి సోని ది ప్రభుత్వ హత్య కేయూ జాక్ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్ ఆరోపించారు. శనివారం కేయూ విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత పద్నాలుగా రోజుల నుంచి జీపీ కార్యదర్శులు సమ్మె చేస్తుండడంతో గ్రామాల్లో అభివృద్ధి అడుగంటిపోయిందన్నారు. జీపీ కార్యదర్శుల న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే వారికి ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని, సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వమే సమ్మె విరమించి ఉద్యోగాల్లో చేరకుంటే వారిని విధుల్లో తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడడం హేయనీయం అన్నారు. జీపీ పరిధిలో 56రకాల విదులు, 42కు పైగా రికార్డుల బాధనయతలను వారు నిర్వర్తిస్తున్నారని రోజుకు 12గంటలపాటు పనిభారంతో కార్యదర్శులు సతమతమవు తున్నారని, వారికి పనికిమించి బాధ్యతలు అప్పగించడంతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఇంత చేస్తున్నా ప్రభుత్వం కార్యదర్శులను రెగ్యులర్ చేసే విషయంపై ఎటువంటి నిర్ణయం తీసుకోవడంలేదని, ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి ఉన్నత స్థానంలో నిలవాలనే ఆశ ఉన్నప్పటికీ తక్కువ జీతమే అయినా ప్రభుత్వ ఉద్యోగ అవకాశం వదలకూడదని జీపీ కార్యదర్శి ఉద్యోగంలో చేరారన్నారు. సీఎం ఇచ్చిన హామీకే దిక్కులేకపోతే రాష్ట్రంలో పాలన ఉన్నట్టా లేనట్టా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జీపీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ తక్షణమే ఉత్తర్వులు జారీచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, లేనిపక్షంలో వారి పోరాటానికి కేయూజాక్ మద్దతుగా నిలవడమే కాక వారి తరపున ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కేయూ జాక్ వ్యవస్థాపక సభ్యులు డా.మంద వీరస్వామి, టీజీవీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మేడ రంజిత్‌కుమారన, బీఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాడపాక రాజేందర్, బీఎస్ఎఫ్ కెయు అధ్యక్షులు కల్లెపల్లి ప్రశాంత్, బీసీ విద్యార్థిసంఘం కేయూ ఇన్‌చార్జి అరెగంటి నాగరాజ్, కేయూజాక్ నేతలు కందర్పల్లి కాశీనాథ్, మహేష్, నిరంజన్, ప్రీతం, నరేందర్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తిలో కాంగ్రెస్ నాయకుల విజయోత్సవ ర్యాలీ

*రాయపర్తి, మే 13, ప్రభాతవార్త*



మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబురాలు నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో కర్ణాటక, రాష్ట్రంలో జరిగిన ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయగా బ్రహ్మాండమైన మెజార్టీ రావడంతో రాయపర్తి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ తీసి బాణసంచాకాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హమ్యనాయక్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు గబ్బెట బాబు, చిన్నపాక ఎల్లయ్య, ఇల్లందుల భగవాన్, జిల్లా నాయకులు సిరికొండ కృష్ణారెడ్డి, మచ్చ నిలయ మానవత్ రవినాయక్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మల్లయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్, నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్, రాయపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ రమేష్, కార్యదర్శి చూడపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజా కార్యక్రమాలకు మంత్రి ఎర్రబెల్లికి ఆహ్వానం

*రాయపర్తి, మే 13, ప్రభాతవార్త*
మండలంలోని మైలారం గ్రామంలో గల శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో రుద్రనందీశ్వర, నవగ్రహ, పాండురంగ, పున:ప్రతిష్టా, శిల ద్వజస్థంబ మహాప్రతిస్టా మహాకుంభాషేకం మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ప్రత్యేకంగా తన క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవ్‌రెడ్డి, ఏలామంచి శ్రీనివాస్‌టెడ్డి, గుబ్బిట బాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి, సంకినేని ఎళ్లస్వామి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల బాణాసంచా పేల్చిన పార్టీ నాయకులు

*పర్వతగిరి, మే 13, ప్రభాతవార్త*
కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల పర్వతగిరి మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి,సంబురాలు నిర్వహించారు.బిజేపి కాలం చెల్లింది.కర్ణాటక ప్రజలు ఇచ్చిన తీర్పుతో బీజేపీ పని భారతదేశంలో అంతమైపోతుంది త్వరలోనే దేశం మొత్తంమీద బిజేపిని ప్రజలే ప్రజాస్వామ్యుతంగా అంతం చేస్తారు.ప్రజల మధ్య మతచిచ్చు పెట్టి యువతకి భవిష్యత్తు లేకుండా చేసి దేశాన్ని అన్ని రంగాల్లో వెనక్కి నెట్టుతున్నారు.దేశాన్ని తన దోస్తు ఆదానికి కట్టబెట్టి దేశ ప్రజల జీవితాలతో చీకట్లు నింపుతున్న మోదీని సాగనంపాల్సిన సమయమొచ్చింది అని మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ అన్నారు.ఆరు నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వస్తుందని,కర్ణాటక మాదిరి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు మంచి గుణపాఠం చెప్పుటకు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు,కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పడుట ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, కంటెం సుధాకర్, కట్ల శ్రీనివాస్, లోకేష్, ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హన్మకొండ వార్త

## బలహీనవర్గాలకు సముచిత స్థానం

**-డాక్టర్ సంగని మల్లేశ్వర్**

*ఎడ్యుకేషన్ కేయూ, మే13 ప్రభాతవార్త :*



రాష్ట్రం ఏర్పడ్డ తరువాత సీఎంకేసీఆర్ గ్రామీణ ఆర్థిక పరిపుష్టికోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల వల్ల బీసీలకు మహర్దశ వచ్చిందని, పెరిక కుల ఎంప్లాయిస్ అండ్‌ప్రొఫెషనల్స్ సొసైట ఆఫ్ ఇండియా (పెప్సి) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ కొనియాడారు. శనివారం గ్రేటర్ వరంగల్ పెరిక కుల ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ సొసైటీ ఆఫ్ ఇండియా కార్యవర్గ సమావేశం కేయూ జర్నలిజం విభాగంలో పెప్సీ గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు బేరే వీరన్న అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో పెప్సీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.సంగని మల్లేశ్వర్ డబుల్ డాక్టరేట్ సాధించినందుకు ఇటీవల కాలంలో పెప్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పన సిద్దులు, కొత్తదూడెం భద్రాద్రి జిల్లా సైనిక్‌వెల్ఫేర్ డైరెక్టర్‌గా నియమించినందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు అంకత ఉమామహేశ్వర్‌రావును, ఆయిల్‌ఫామ్ డైరెక్టర్‌గా నియమించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపి పెప్సీ ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో తిప్పనసిద్దులు, ముత్తయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, వీరయ్య, సతీష్‌కుమార్, ప్రతాప్, కేదారి, బుచ్చిమల్లు, మహేష్, రజిత, రాజయ్య, వీరన్న, నరేందర్ పాల్గొన్నారు.

## పల్లా రాజేవ్వర్‌రెడ్డిని కలిసిన కాంట్రాక్టు అధ్యాపకులు

*ఎడ్యుకేషన్ కేయూ, మే13 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో 12యూనివర్శిటీలలో కాంట్రాక్టు అధ్యాపకులు 1335మంది పనిచేస్తున్నారని, వారిని రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ నాగయ్య, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రమాధవశాత్తు ఒకరికి తీవ్ర గాయాలు

*పర్వతగిరి, మే 13, ప్రభాతవార్త*



పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామంలో పసునూరి జంపయ్య(53),తన సైకిల్ పై వాటర్ క్యాన్ తగిలించుకొని కొంచెం గడ్డిమోపు సైకిల్ మీద పెట్టుకొని సైకిల్‌ను తోసుకుంటూ తన ఇంటికి వెళ్లే క్రమంలో ఇంతలో వరంగల్ నుండి పర్వతగిరికి బైక్ మీద వస్తున్న శరత్ అతి వేగంగా జంపయ్యను గుద్దడంతో కాళ్లు విరిగి గాయాలు బాగా అయ్యాయి.శరత్‌కు కూడా గాయాలు కావడంతో అక్కడ ఉన్న స్థానికులు 108కి కాల్ చేసి వారిని హాస్పిటల్‌కి తరలించారు.

# బంగారు తెలంగాణలో బలవన్మరణాలు ఇంకెన్నాల్లు: దొంతి

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న జూనియర్ ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయకుండా ఇబ్బంది పెట్టడం వల్లనే ఖానాపురం మండలం రంగాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి బూరి సోని ఆత్మహత్య చేసుకుందని నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. ఉద్యోగ భద్రత కోసం ఆత్మహత్య చేసుకున్న బైరి సోని మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం నిర్ణయించిన నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కార్యదర్శులకు ప్రభుత్వం నిర్ణయించిన నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలం గడువు పూర్తి ఐన తర్వాత కూడా రెగ్యూలర్ చేయకపోవడం సిగ్గుచేటని గ్రామపంచాయతీ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల కష్టం వల్లనే తెలంగాణకు అవార్డ్స్ వచ్చాయని గ్రామ పంచాయతీల అభివృద్ధిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాత్ర చాలా ముఖ్యమని చాలిచాలని జీతాలతో ఉద్యోగం చేస్తున్న జూనియర్, ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యూలర్ చేయకుండా ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటం ఆడుతుంది అని అందువల్లనే కార్యదర్శులు సమ్మెకు దిగి ప్రభుత్వంతో పోరాటం చేస్తున్నారని వారికి కనీసం టెంట్ వసుకొని సమ్మె చేసుకునే అవకాశం కల్పించకపోవడం బాధాకరమని కార్యదర్శులు శాంతియుతంగా న్యాయమైన పోరాటం చేస్తున్నారని



అలాంటి వారిని నమ్మె విరమించకపోతే ఉద్యోగాల నుండి తొలగిస్తామని ప్రభుత్వం నోటీసులు ఇచ్చి బయపెట్టడం, చర్చల పేరుతో పిలిచి అవమానించడం సరైందని కాదన్నారు. వెంటనే ప్రభుత్వం సోని కుటుంబాన్ని అన్నివిదాల ఆదుకోవడంతో పాటు పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, నర్సంపేట మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, దుగ్గొండి మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, కోల చరణ్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నల్లబెల్లి, మే 13, ప్రభాతవార్త

మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన పెంతల కమలమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి శనివారం పరామర్శించడంతో పాటు మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట నల్లబెల్లి, నర్సంపేట, దుగ్గొండి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, బానోతు లక్ష్మణ్‌నాయక్, ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్లు మైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, పార్టీ ఉపాధ్యక్షులు పెంతల కొమురారెడ్డి, నాయకులు బత్తిని మల్లయ్య, రాజ సమ్మయ్య, పైడి, కుమారస్వామి, ఎరుకలి నరేష్, తదితరులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



నర్సంపేట, మే 13, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో భారీ విజయం సాధించిన సందర్భంగా దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీతో పెద్దఎత్తున బాణా సంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో విజయదంకా ప్రారంభమైందని, ఇక నుండి ప్రతి రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ విజయం సాధించింది. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం బాణా సంచా పేల్చి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్‌నాయక్ మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ విజయం చరిత్రలో నిలచిపోయిందన్నారు. త్వరలో జరుగబోయే రాష్ట్ర అసెంబ్లీ, దేశ పార్లమెంట్ ఎన్నికల్లో ఇలాంటి విజయమే లభిస్తుందన్నారు. కార్యకర్తలు నాయకులు, నూతన ఉత్తేజంతో పార్టీ గెలుపు కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమిరోద్దీన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్య, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఫయాజ్, యూత్‌కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్కరాజు, జోరు వీరయ్య, హంస భద్రయ్య తదితరులు ఉన్నారు.

**అక్కల్‌చెడలో..**

కాగా అక్కల్‌చెడ గ్రామంలో సైతం సర్పంచ్ తూటి పావని రమేష్, ఉపసర్పంచ్ బానోతు వీరన్ననాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్ ఆధ్వర్యంలో బానాసంచా పేల్చి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లావడ్య వెంకన్న, పెద్దమ్మల రాజేందర్, భూక్య సురేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు చిలుక రామక్క, బాలాజీ, భీమా, రవి తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో..**

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బాణాసంచా పేల్చి సంబురాలను ప్రారంభిస్తున్న టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీ బలపడిందని దేశం కాంగ్రెస్ వైపు చూస్తుందని ఈ కర్ణాటక ఎన్నికల ఉదాహరణ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, లావుడియా తిరుమల నాయక్, రాచకొండ రఘు, గై లక్ష్మణ్, రావుల మైపాల్ రెడ్డి, జాటో భిక్షపతి, శివకుమార్, ఈదునూరి దిలీప్, భాను ప్రకాష్, రవి తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిక మెజారిటీతో గెలుపొంది. ప్రభుత్వాన్ని చేజిక్కించుకోవడంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు శనివారం అంబరాన్ని అంటాయి. ముందుగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండు కూడలిలో బాణా సంచా పేల్చి మిఠాయి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రాబోయే తెలంగాణ రాష్ట్రంలోని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దీనికి నిదర్శనం కర్ణాటక ఎన్నికలే అని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు మైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట వార్త

## అశ్రు నయనాల మధ్య సోని అంత్యక్రియలు



నర్సంపేట, మే 13, ప్రభాతవార్త

ఖానాపురం మండలం లింగాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తూ శుక్రవారం ఆత్మ హత్యకు పాల్పడిన బైరి సోని అంత్యక్రియలు నర్సంపేటలో శనివారం అశ్రునయనాలతో ముగిసాయి. రాష్ట్ర ప్రభుత్వ తీరును విమర్శిస్తూ పంచాయతీ కార్యదర్శులు దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యదర్శులు వెంటనే దీక్షలు విరమించి విధుల్లో చేరాలని లేకపోతే వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని చెప్పడంతో మనస్థాపానికి గురైనా సోని శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలోనే క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె చావుకు కారణం రాష్ట్ర ప్రభుత్వమే అని సోని కుటుంబానికి న్యాయం చేయాలంటూ ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు భారీ ఎత్తున నర్సంపేటలో ఆందోళన నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం మార్చురి వద్ద ఆందోలనలు చేసి అధికారుల చొరవతో మృతదేహాన్ని సోని తల్లిగారింటికి పోయారు. శనివారం తోటి పంచాయతీ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రతిపక్ష పార్టీ నాయకులు భారీ సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు. పోలీసు బందోబస్తు మధ్య సోని అంత్యక్రియలు ముగిశాయి. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ, ఏఐఎఫ్‌డీయు నాయకులు మోడెం మల్లేషం ఈర్లపైడి, ఈర్లెల్లి రాంచందర్, జనసేనా నాయకులు శివకోటి, బిఎస్‌పి పార్టీ నాయకులు ద్యాగల శ్రీనివాస్ తదితరులు అంతిమయాత్రలో పాల్గొని సోనికి నివాళ్లర్పించారు.

## మృతిడి కుటుంబానికి ప్రమాద భీమా అందించిన కాంగ్రెస్ నాయకులు



నెక్కొండ, మే 13, ప్రభాతవార్త

మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బారాజు సత్తయ్య ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వకావనికి సంబంధించిన ఇన్సూరెన్స్ రూపాయాలు 2 లక్షల ప్రమాద భీమాను సత్తయ్య కుమారుడు రమేష్‌కు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ శనివారం నెక్కొండ మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని ప్రతి కార్యకర్తకు పార్టీ సభ్యత్వంతో పాటు నాయకులందరూ అండగా ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల నాయకులు ఈదునూరి సాయికృష్ణ, లావుడియా తిరుమల నాయక్, రాచకొండ రఘు, గై లక్ష్మణ్, బాదావత్ రవి, రావుల మైపాల్ రెడ్డి, బండి శివకుమార్, ఉప్పల అక్షణ్, ఈదునూరి దిలీప్, కొలిశెట్టి భాను, జంపాల శ్రీనివాస్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బోనస్ పట్టింపేది..?

- తునికాకు బోనస్‌ను తుంగలో తొక్కారు
- డివిజన్ ఆఫీసులోనే ఆగిందని ఆరోపణలు
- లభోధిభోమంటున్న తునికాకు కార్మికులు
- ములుగు ఎమ్మెల్యే సీతక్క ధ్వజం



**తాడ్వాయి,ప్రభాతవార్త :** ఖాయ, కష్టం చేసి తునికాకును సేకరించినా కూలీలకు బోనస్ డబ్బులు చెల్లించడంలో అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆరోపించారు. తాడ్వాయి మండలంలోని ఎలుబాక, వెంగళాపురం, కన్నెపెల్లి, ఊరట్టం, కాటాపురం క్లష్టర్‌లోని తంబాపురం, కాటాపురం, గ్రామాలను సందర్శించి శుభ కార్యాలయాలకు హాజరయ్యారు. అనంతరం ప్రజలు సమస్యలను సీతక్కకు మొర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. అటవీ సంపదలో ఒకటైన తునికాకును సేకరించిన కూలీలకు రావాల్సిన బోనస్ డబ్బులను నాలుగు సంవత్సరాలుగా నిలిపివేస్తూ చెల్లించకపోవడంలో అంతర్యం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఖాయ కష్టం చేసి కుటుంబ అవసరాలకు దోహదపడతాయనే తునికాకు సేకరిస్తే ఆ డబ్బులు ప్రభుత్వం చెల్లించగా తునికాకు కూలీల జాబితాను అటవీ శాఖ అధికారులు గల్లంతు చేసి నిలిపివేయడంపై పలు అనుమానాలను తావిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఏ గ్రామాన్ని సందర్శించిన అన్ని వర్గాల ప్రజలు తునికాకు బోనస్ డబ్బులు చెల్లించడం లేదని తమ దృష్టికి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ఒక్కొక్క ఇంటికి వేలాది రూపాయలు రావాల్సి ఉందని, ఈ విధంగా గ్రామంలో చూసినట్లు అయితే లక్షలాది రూపాయల బోనస్ డబ్బులు రావాల్సి ఉందని, మండల వ్యాప్తంగా సుమారు రూ. 2కోట్లు ఆగిపోయినట్లు తెలుస్తుందని అన్నారు. డివిజన్ పరిధిలోనే తునికాకు బోనస్ డబ్బులు ఆగినట్లుగా తెలుస్తుందన్నారు. తునికాకు డబ్బులను బ్యాంకు ద్వారా కాకుండా స్వయంగా కూలీలకు చెల్లించినట్లు అయితే వీలు కలుగుతుందని అన్నారు. బ్యాంకు ఖాతాలలో బోనస్ డబ్బులను వేసినట్లు అయితే బ్యాంకులలో రైతులకు బాకీ పడిన ఋణాల డబ్బులను బ్యాంకు అధికారులు ఆపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలా కాకుండా కూలీలకు నేరుగా ఇచ్చినట్లు అయితే అలాంటి ఇబ్బందులు లేకుండా పోతాయన్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు తమ వైఖరిని మార్చుకుని కూలీలకు డబ్బులు చెల్లించే విషయంగా సులభంగా వచ్చేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్, సహకార సంఘం చెర్మన్ పులిసంపత్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఎం.డీ.ముజాఫర్ హుస్సేన్, నాలుగు మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగా కళ్యాణి, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తోలెం సృజన, బీసీ సెల్ మండల నాయకులు పులి రవిగౌడ్, సీనియర్ నాయకులు పులి పెద్దనర్సయ్య, పాలకుర్తి రవీందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ కోడి సతీష్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాహిరి లక్ష్మీనర్సు, సీనియర్ నాయకులు పాక సాంబయ్య, పీరీల వెంకన్న, తాడ్వాయి గ్రామకమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, యానాల సిద్ధిరెడ్డి, నర్సాపురం, తంబాపురం, రంగాపురం, తాడ్వాయి గ్రామాల సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

# కర్ణాటకలో కాంగ్రేస్ గెలుపు పట్ల ములుగులో సంబరాలు

- బైక్ ర్యాలీ, కేక్ కటింగ్
- తెలంగాణలో కాంగ్రేస్ గెలుపు తథ్యం
- కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన
- కార్యదర్శి, ములుగు నియోజకవర్గ డా. సీతక్క

**ములుగు, మే 13, ప్రభాతవార్త :** కర్ణాటకలో కాంగ్రేస్ పార్టీ గెలుపుతో కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క ఆధ్వర్యంలో ములుగులో నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ములుగు పట్టణంలో జాతీయ రహదారిపై బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర ప్రజలు కాంగ్రేస్ పార్టీకి పట్టం కట్టడం సంతోషదాయకమని, నియంతృత్వ పోకడలతో దేశాన్ని దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పారని ఆమె అన్నారు. అన్ని కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్న బిజెపికి కర్ణాటక ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. కాంగ్రేస్ పార్టీ అంటే పేదల పార్టీ అని పేదల పక్షాన నిలబడి కొట్లాడే పార్టీ అని కర్ణాటక గెలుపు రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీని ప్రజలు గెలిపిస్తారని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలు గమనిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కర్ణాటక ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ



గెలుపొందిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకుతోట చంద్రమౌళి, నల్లెల భరత్ కుమార్, సహకారం సంఘం చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రాజు, పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్, కాంగ్రేస్ పార్టీ ఇల్లా నాయకులు చింతనిప్పుల బిక్షపతి, నాయకులు మట్టెవాడ తిరుపతి, షకీల్, ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, మామిడిశెట్టి కోటి, అహ్మద్ పాషా, కూనూరు అశోక్ గౌడ్, ముసినపల్లి కుమార్ గౌడ్, అర్శం రఘు, కొంగరి నరేందర్, శంకరయ్య, యాసం రవి కుమార్, రాజన్న, బోడ రఘు, సతీష్, ఎండీ. అజ్జు, జన్ను రవి, వంశీ కృష్ణ, దేవ్ సింగ్, భాగ్య, రమేష్, ఒడ రాజు, వసంత శ్రీనివాస్, గద్దల నవీన్, లక్కీ, వినయ్, హాజీ, జాఫర్, కుత్‌బొద్దీన్, చంద్ శ్రీధర్, అనిల్, సాంబయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# డీఏఓ గౌస్ హైదర్ కు డాక్టరేట్




**ములుగు, మే 13, ప్రభాతవార్త :** జిల్లా వ్యవసాయ అధికారి కె.ఏ గౌస్ హైదర్ కు మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్సు నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. భారత దేశ రాజధాని లో శుక్రవారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు గౌస్ హైదర్‌కు అవార్డు అందజేశారు. డా. గౌస్ హైదర్ గత 31 సంవత్సరాలుగా కరొకే సంగీతంలో సుమారు 500 గేయాలు పాడినందుకు గాను మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం పొందారు. 1992 సంవత్సరం నుంచి ఆయన పాటలు పాడుతున్నారు. ఆయన పాటలో ప్రయాణంలో అంధులకు సైతం పాటలు నేర్పించారు. ఆయన పాడిన పాటలకు, చేసిన సేవలను గుర్తించి డాక్టరేట్ అందించారు.

# ములుగు వార్త

## కర్ణాటక గెలుపుతో కాంగ్రెస్‌లో జోష్



**ఏటూర్‌నాగారం, మే 13, ప్రభాతవార్త:** కర్ణాటకలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్‌లో ఎనలేని జోష్ మొదలైంది. స్థానిక కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించుకున్నారు. ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించి టపాసులు పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవల్ల వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు చిట మట రఘు మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుకోసం ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క పార్టీ గెలుపు కోసం ప్రధాన పాత్ర పోషిస్తూ ఎంతో శ్రమించారని కొనియాడారు. రాబోయే ఎన్నికలలో కర్ణాటక స్ఫూర్తితోర తెలంగాణలో కూడా కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని పేదల పక్షాన నిలబడి కొట్లాడే పార్టీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, ఎండి. ఆయూబ్ ఖాన్, వావిలాల చిన్న ఎల్లయ్య ఉప సర్పంచ్ కర్ల అరుణ, మండల అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, టౌన్ అధ్యక్షులు బండారు లక్కీ, సరికొప్పుల శ్రీనివాస్, చెన్నూరి బాలరాజు, కొండగొర్ల పోశయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్ష్మీవిపేట గ్రామంలో వాహన తనిఖీ



**వెంకటాపూర్, మే 13, ప్రభాతవార్త :** ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట, బూర్గుపేట గ్రామాలలో సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ తాజోద్దీన్ శనివారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాలకు అన్ని ధృవపత్రాలు ఉండాలని ఆయన సూచించారు. సిసి కెమెరాల ప్రాముఖ్యత, సైబర్ క్రైం గురించి అవగాహన కల్పించారు. తప్పనసరిగా హెల్మెట్ ధరించాలని సుమారు 50 మంది వాహనదారు లతో ప్రమాణం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించరాదని, అనుమానితులు కనిపిస్తే పోలీసులకు గాని, 100 కు గాని డయల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈ వాహన తనిఖీలో సివిల్ పోలీసులు, తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీసులు పాల్గొన్నారు.




## చేనేత రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఎలుబాక సుజాత

*కాటారం, మే 13, ప్రభాతవార్త*



జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రానికి చెందిన ఎలుబాక సుజాతను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లిఖార్జున్, రాష్ట్ర అధ్యక్షుడు మాడా రాజులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో, మండలాల కమిటీల ద్వారా చేనేత కార్మికుల సమస్యలను గుర్తించి జాతీయ రాష్ట్ర అధ్యక్షుల సమక్షంలో సమస్యలను పరిష్కరించి చేనేత సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అలాగే జిల్లాలో నిర్వహించే కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు రాష్ట్ర కార్యాలయానికి సమాచారం అందించాలని తెలియజేశారు. ఈసందర్భంగా ఎన్నికకు సహకరించిన వారందరికీ పేరుపేరునా ఎలుబాక సుజాత ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## నేటి భూమి పూజను విజయవంతం చేయాలి

**-మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు తోట కోటేశ్వర్**

*కాటారం, మే 13, ప్రభాతవార్త*



కాళేశ్వరంలో నేడు ఉదయం 11గంటల 15నిమిషాలకు జరిగే మున్నూరు కాపు నిత్యాన్నదాన భవన భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంఘం కాటారం మండల అధ్యక్షుడు తోట కోటేశ్వర్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో ఈసందర్భంగా వారు మాట్లాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మున్నూరుకాపు నిత్య అన్నదాన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పట్టు మధు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరౌతున్నట్లు తెలిపారు. కావున మండలంలో ఉన్న మున్నూరు కాపు కులస్థులు నిత్య అన్నదాన భూమి పూజ కార్యక్రమంలో అధిఖ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సిఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

**-చిట్యాల యంపిడిఓ రామయ్య**

*చిట్యాల, మే 13, ప్రభాతవార్త*

సిఎం కప్ క్రీడోత్సవాలను క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యంపిడిఓ రామయ్య కోరారు. ఈమేరకు మండలకేంద్రంలోని పిఏసిఎస్ ఆవరణలో ఉన్న క్రీడా మైదానాన్ని ఆయన పరిశీలించారు. ఈనెల 15నుండి 17వరకు క్రీడోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని చెప్పారు. క్రీడల్లో క్రీడాకారులు పాల్గొని స్పూర్తిని ప్రదర్శి ంచాలని కోరారు. ఎంపిడిఓ వెంట ఎంపిఓ రామకృష్ణ, పిఈటీలు లింగయ్య, స్వరూపారాణి, భాస్కర్ పాల్గొన్నారు.



## కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు శ్రీధర్‌బాబు ఎనలేని కృషి

**-కర్ణాటక మాదిరిగానే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం..!**

**-ధీమా వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు**

**-కాటారంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**



*కాటారం, మే 13, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా కాటారం ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..ఈప్రాంత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, ఏఐసిసి సెక్రటరీ, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల కర్ణాటక రాష్ట్ర ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. గత రెండు నెలల కాల వ్యవధిలో పూర్తిస్థాయిలో కర్ణాటకలో గత ప్రభుత్వాలు చేసిన ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు తెలియజేస్తూ స్థానిక రాష్ట్ర నాయకులను సమన్వయ పురుస్తూ నీతి నిజాయితీగల అభ్యర్థులను ఎంపిక చేసి నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించి పార్టీ కోసం ఎనలేని కృషి చేసిన శ్రీధర్‌బాబుకు ఈప్రాంత ప్రజల తరుపున కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో కర్ణాటకలో ఏవిధమైన ఫలితాలు వెలువడ్డాయో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో శ్రీధర్‌బాబు నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడం తధ్యమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న రోజుల్లో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్ల పని చేయాలని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎనలేని కృషి చేసిన శ్రీధర్‌బాబుకు ఈప్రాంత ప్రజల తరపున, తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహేష్ రవీందర్ రావు, కుంభం స్వప్న, రమేష్ రెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, చీర్ల తిరుపతి రెడ్డి, ఆంగోతు సుగుణ, జాడీ మహేశ్వరి, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, చీమల వెంకటస్వామి, అంగజాల అశోక్ కుమార్, చీమల రాజు, కొట్టె ప్రభాకర్, ఓంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలను నిరిసిస్తూ రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం

*చిట్యాల, మే 13, ప్రభాతవార్త*



యాదవ కులం పేరుతో, మంత్రి తలసాని శ్రీనివాస్ ఆయదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను యాదవ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో దగ్ధం చేశారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు కాట్రేవుల కుమార్ యాదవ్ మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా యాదవులు అత్యధిక సంఖ్యలో ఉన్నట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి బేషరతుగా శ్రీనివాస్ యాదవ్‌కు, యాదవ కులానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. నాయకులు మర్రి నరేష్ యాదవ్, గొడుగు విజేందర్, బుట్టి ఉపేందర్, రమేష్, కుమార్, రామచందర్, హరీష్, రాజ కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక తరహాలోనే తెలంగాణలో కాంగ్రెస్ పాగా..!

**-కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణ రావు**

**-చిట్యలలో కాంగ్రెస శ్రేణుల సంబరాలు**

*చిట్యాల, మే 13, ప్రభాతవార్త*



కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు జోస్యం చెప్పారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లను కైవసం చేసుకున్న సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో నాయకులు బాణసంచా పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల కోసం స్వయంగా ప్రధాని మోడీ 15రోజుల పాటు మకాం వేసి ప్రచారం చేసినప్పటికీ ఆరాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించారని గుర్తు చేశారు. కర్ణాటక రాష్ట్ర ప్రజలకు ఈసందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలోని ప్రధాన సంస్థలైన ప్రయివేటు సంస్థలను అప్పగించి, దేశ ఆర్థిక వనరులను దోచుకున్నారని ఆరోపించారు. బిజేపి పార్టీ కుయుక్తులను గ్రహించిన కర్ణాటక ప్రజలు దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి విలక్షణమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. కర్ణాటక తరహాలోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 90సీట్లను కైవసం చేసుకొని అధికారం చేపట్టడం ఖాయమని స్పష్టం చేశారు. కర్ణాటక ప్రజలు ఇచ్చిన తీర్పు భవిష్యత్తు ఎన్నికల్లో ప్రభావం చూపడం ఉందని చెప్పారు. సిఎం కేసిఆర్ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని రైతులు, ఉద్యోగులు, కార్మికులు, నిరుద్యోగులు కేసిఆర్ పాలనపై విసుగెత్తి పోయారని అన్నారు. యూత్ డిక్లరేషన్ యువతలో పెనుమార్పు తీసుకురానుందని చెప్పారు. రైతులు, మేధావులు, కవులు, కళాకారులు, ప్రజలు, నిరుద్యోగ యువతీ యువత బిజేపి, బిఆర్ఎస్ పార్టీల మోసాలను గ్రహించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు ముకిరాల మధు వంశీ కృష్ణ, గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, శ్రీనివాస్ నాయక్, మూల శంకర్ గౌడ్, చిలుకల రాజ కొండయ్య, దొడ్డి కిష్టయ్య, పిఏసిఎస్ మాజీ వైస్ ఛైర్మన్ బుర్ర శ్రీనివాస్, సర్పంచ్ గజ్జి రవి, ఎంపిటీసీ అనిల్, నాయకులు కుమార్, సాంభశివుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఇండ్ల పట్టాల పంపిణి కార్యక్రమం

**గుడుసే వాసులకు అండగా**

**తూర్పు ఎమ్మెల్యే**

**కేసిఆర్ నాయకత్వంలో**

**మరింత అభివృద్ధి**



***మామునూర్ ప్రభాతవార్త మే 13:***

కేసిఆర్ నాయకత్వంలో పేదలకు, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ మరింత అభివృద్ధి చెందేలా ఈ ప్రభుత్వం ముందుకు నడుస్తుందని వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని గడిసే వాసులకు ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అథితిగా నన్నపనేని నరేందర్ హాజరైమ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ కేసిఆర్ ప్రభుత్వం ప్రజల యొక్క ఆర్థిక స్థితి గతులు మార్యే విధంగా అడుగులువేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుంది అన్నారు. అందులో భాగంగా కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ భూముత్లో గుడుసేలు వేసుకొని జీవిస్తున్న పేదలకు ప్రభుత్వ జీవో ప్రకారం అర్హులైన ఫేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. కేసిఆర్ నాయకత్వంలో బాగస్వామిని అవుతూ ఏళ్ల వేలాల వారికి ఋణపడి ఉంటానని అన్నారు. గుడుసే వాసుల కు అందుబాటులో మీతో కలిసి నడుస్తూ, మీలో ఒక్కరిగా ఉంటూ కంటికి రెప్పలాగ కాపాడుకుంటానని నరేందర్ అన్నారు. ఎమ్మెల్యే నరేందర్ కు కృతజ్ఞతలు మా కష్టాన్ని అర్థం చేసుకొని, మా సాధక భాధకాలలో మాలో ఒక్కరిగా ఉండి మా కళ ను నిజం చేసిన ఎమ్మెల్యే నరేందర్ ను మా జీవితాంతం గుర్తుంచుకుంటామని అన్నారు. గుడుసే వాసుల వైపు నిలబడి ఇచ్చిన మాటను నిలుపు కొని ఈ రోజు పట్టాలు ఇచ్చి గుడుసే వానుల వైపు నిలబడ్డ ఏకైక ఎమ్మెల్యే నరేందర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, లెనిన్ నగర్ కాలనీ అధ్యక్షుడు బోగి సురేష్, కార్పొరేటర్లు బోగి సువర్ణ. ఓని భాస్కర్, దిడ్డి కుమారస్వామి మాజి కార్పోరేటర్ కేడల పద్మ, కుంట మోహన్ దుబ్బ శ్రీనివాస్, కుడా డైరెక్టర్ మొడెం ప్రవీణ్, పల్లం రవి, గీసుకొండ, ఖిలా వరంగల్ ఎమ్మార్వోలు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరుతు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## హనుమాన్ స్వాములకు భీక్షా కార్యక్రమం



***వేలేరు ప్రభాతవార్త మే 13:***

వేలేరు మండల కేంద్రంలోని రుద్ర రామేశ్వర స్వామి ఆలయంలో స్వాములకు బిక్ష కార్యక్రమం ఉప సర్పంచ్ నిర్వంచారు. హనుమాన్ జయంతి సందర్భంగా దాదాపు 60 మంది స్వాములకు భీక్షా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం సద్దాం మాట్లాడుతూ భిన్నత్వంతో ఏకత్వాన్ని ప్రతీక మన భారత దేశమని అన్నారు. పరమత సహనమే అన్ని మతాల పరమావదిగ సమాజమే దేవాలయం ప్రజలే దేవురళ్ళు అనే సిద్ధాంతాన్ని నమ్మి ఇలామటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సలీంమాలిక్ హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## మైబు కుటుంబానికి బిజెపి అండగా ఉంటుంది

**బిఆరెస్ అక్రమాలకు త్వరలోనే ప్రజలు**

**బుద్ధి చెబుతారు**

**అక్రమాలకు బిఆరెస్ కార్పొరేటర్లకు**

**అడ్డూ అదుపు లేకుండా పోయింది**

**వరంగల్ తూర్పు బిజెపి కాంటెస్టెడ్**

**ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు**

***వరంగల్ ప్రభాతవార్త మే 12:***

బిఆరెస్ పార్టీ నాయకుల వల్ల నష్టపోయిన మైబు కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందని వరంగల్ తూర్పు బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. వరంగల్ 13వ డివిజన్ ఎం.ఎస్ నగర్ డిఆరెస్ కార్పొరేటర్ అక్రమంగా తన గుడిసెను కూల్చేసి జెండా గద్దెను నిర్మించిన విషయం తతిసిందే. నిరాశ్రయులయిన దామెర మైబు కుటుంబాన్ని శనివారం వరంగల్ తూర్పు బిజెపి శ్రేణులతో కలిసి పరమర్శించి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లుడుతూ స్థానిక నాయకుల ఆగడలతో కుటుంబంలో కలహాలు ఏర్పడి నిరశ్రయులైన మైబు వారి పిల్లలకి ఎలాంటి జీవన ఆధారం లేకుండా పోయిందని అన్నారు. స్థానిక బిజెపి డివిజన్ అధ్యక్షులు జన్ను సుబ్రహ్మణ్యం అభ్యర్ధన మేరకు వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగిందన్నారు. గాలికి కొట్టుకుపోయే పార్టీల బెదిరింపులకు బెదిరి పోవద్దని అన్యాయం చేసినప్పుడు ఎదిరించి పోరాడాలని అన్నారు. మీలాంటి వారి కొరకు బిజెపి పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. కుమ్మరి కులస్తులైన వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఏదైనా ఉపాధి కలిగే అవకాశం ఉందో తెలుసుకొని వారికి లబ్ది చేకూర్చే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షులు జన్న సుబ్రహ్మణ్యం, బాకం హరి శంకర్, సముద్రాల పరమేష్, సముద్రాల పరమేష్, మార్టిన్ లూథర్, రఘునాథ్ రెడ్డి, కోట సతీష్, కోమాకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ పోరాటల ఫలితమే కాలువ ప్రాజెక్టులు

**వలస కూలీలుగా మారుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**సిపిఐ బాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకటరెడ్డి**

***భీమదేవరపల్లీ ప్రభాతవార్త మే 13:***





సిపిఐ పోరాటల ఫలితమే కాలువ ప్రాజెక్టు పథకం శంకుస్థాపన జరిగిందని జాతీయ సిపిఐ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం చాడ వెంక రెడ్డి రంగయ్యు పల్లి గాంధీనగర్ రత్నగిరి మాణిక్య పూర్ తదితర గ్రామాలు ప్రజా సమస్మల గురించి పర్యటించి అనంతరం సిపిఐ మండల కార్యదర్వి ఆదరి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా వారు హాజరై ఈ సందకంభంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కోసం భారతీయ కమ్యూనిస్టు పార్టీ ముందుంటుందని రానున్న ఎన్ని కల్లో సిపిఐ పార్టీని ప్రజలు ఆదరిస్తారని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హుస్నాబాద్ మెట్టు ప్రాంతం రావడం వల్ల సిపిఐ పార్టీ దశాబ్ద కాలం పాటు పోరాటాల ఫలితం వల్ల వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు శంకుస్థాపన చేశారని సంవత్సరాలు గడుస్తున్న టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ నిదులు కేటాయించక పోవడం వల్ల ప్రాజెక్టుల కాలువ నిర్మాణాలు అసంపూర్తిగా ఉండడం వల్ల ఈ ప్రాంత రైతులు వలస కూలీల మారుతున్నారు రని రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండన చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల్లో ధ్వంసం చేస్తూ కార్పొరేట్ పెట్లుబడిదారులకు అమ్మేవిధంగా రైతులను ప్రోత్సహించడం వల్ల నిత్యువసర ధరలు పెరగి సామాన్ముడికి బ్రతికే భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం కాపాడుకునే కొరకు ప్రజాస్వామ్యాన్ని రక్షించే అందుకు కమూన్యనిస్టు కార్యకర్తలు శక్తి వచనం లేకుండా కృషి చేయాలని సిపిఐ దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యం పరుస్తుందని అన్నారు. ఈ నెల 15 హుస్నాబాద్ లో జరిగే బహిరంగ సభకు వేలాది మంది తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రి బిక్షపతి మారుపాక అనిల్ కుమార్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మంచాల రమాదేవి, తిరుపతి ఆదరి రమేష్ రావుల తిరుపతి కిషన్ కుమారస్వామి ఉండాల నర్సి రెడ్డి తదితరుతు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు సంబరాలు

***ఖిలావరంగల్, మే13, ప్రభాతవార్త***

కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ అఖండ విజయంతో వరంగల్ తూర్పు నియోజకవర్గం 37వ డివిజన్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న ఆధ్వర్యంలో శనివారం బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్ణాటకలో రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ద్వారా సమస్యలను తెలుసుకొని ప్రజలను ఐక్యం చేస్తూ సాగించిన పాదయాత్ర ఈ విజయానికి నాంది అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బోయిన దూడయ్య, నాయకులు అంకతి జ్యోతిబోస్, దేవెందర్, సంపత్, రెడ్డి, రఘు, ఐలయన, రాకేష్, కలకుట్ల కుమార్, ఎసి రెడ్డి ప్రభాకర్, ఇప్ప నరేష్, రాజేష్, నర్సింగ్‌గౌడ్, ప్రతాప్, నరేష్, ప్రభాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏవివి సంస్థల అభివృద్ధికి సహకరిస్తాను

**శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ బండ ప్రకాష్**

***వరంగల్ ప్రభాతవార్త మే 12:***

ఏవివి సంస్థల అభివృద్ధికి సహకరిస్తానని శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీబండ ప్రకాష్ హామీ ఇచ్చరని 1 ఏవివి యాజమాన్యం పూర్వ విద్యార్థి సంఘం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ బండ ప్రవాష్ మాట్లాడుతూ నా ఎదుగుదలకు చంరాకాంతయ్య స్థాపించిన విద్యాసంస్థలు (ఏవివి, సకెఎం) కళాశాలలు ఎంతో ఉపయోగ పడ్డాయని వాటి రుణం తీర్చుకునే బాధ్యత నాపై ఉందని ప్రస్తుతం ఏవివి యాజమాన్యం నిర్మిస్తున్న ప్లాటినం జూబ్లీ సందర్భంగా రోహిణి బ్లాక్ అభివృద్ధికి సహాయ సహాకారాలు అందిస్తానని అలాగే ఉన్నత పాఠశాలకు ఇంగ్లీష్ మీడియం పర్మిషన్ తేవడంలో సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవివి సంఘం లైఫ్ మెంబర్ చందా శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.భుజంగ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ, పూర్వ విద్యార్థి వేద ప్రకాష్ బి గోప తదితరుతు పాల్గొన్నారు.



జనగామ వార్త

# మొక్కజొన్నలలో రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- మార్క్‌ఫెడ్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ యాదిరెడ్డి**

**స్టేషన్‌ఘన్‌పూర్, మే13 ప్రభాతవార్త :**
స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ద్వారా ఓడీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ యాదిరెడ్డి, జిల్లా మేనేజరన మహేష్ కుమార్ శనివారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సెంటర్‌వద్ద ఉన్న మొక్కజొన్న రైతులతో వారు మాట్లాడుతూ రైతులందరూ నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. దళారులకు అమ్మకుండా నేరుగా మార్కెట్ యార్డుకు తరలించి ప్రభుత్వం కల్పించిన రూ.1962 మద్దతు ధర పొందాల్సిందిగా రైతులను కోరారు. అనంతరం యార్డులో రైతులు తీసుకవచ్చినటువంటి మొక్కజొన్న రాశులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వీరితోపాటు సెంటర్ ఇన్‌చార్జి అయిత సంతోష్, మార్కెట్ సిబ్బంది శ్రీనివాస్, వెంకటేవ్వర్లు, దద్వాయిలు, మహాలీలు పాల్గొన్నారు.



# హనుమాన్ మాలధారుణలకు భిక్ష



**జనగామ కల్చరల్, మే13 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలోని స్థానిక గణేష్‌వాడ వద్ద ఉన్న హనుమాన్ దేవాలయంలో కందుకూరి వినయ్‌కుమార్ కుటుంబం స్వాములకు శనివారం భిక్షను ఏర్పాటు చేశారు. హనుమాన్ మాలవేసిన స్వాములతోపాటు భక్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా హనుమాన్ స్వాములు ముందుగా సీతారాములు, ఊర్మిళ లక్ష్మణ, హనుమంతుడి భజన కార్యక్రమం నిర్వహించారు. పదకొండు రోజులు, 21రోజులు, 41రోజులు మాల వేసుకున్న స్వాములు భిక్ష అనంతరం కొండగట్టు హనుమంతుడు, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి, జీడికల్ సీతారాముల దేవాలయంకు మాల విరమణకు వెళ్లడం జరిగింది. వందమంది హనుమాన్ మాల వేసిన స్వాములకు 50మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వార కల్యాణం



**చిల్పూర్, మే13 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం వెంకన్నస్వామి సన్నిధిలో శనివారం శ్రీబుగులు వేంకటేశ్వరస్వామివారి కళ్యాణంను అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళ్యాణానికి భక్తులు, గ్రామస్తులు అధికసంఖ్యలో హాజరై కళ్యాణంను తిలకించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, వంశీకృష్ణమాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని హైదరాబాద్ వాస్తవ్యులు మాదాడి సూర్యప్రకాష్‌రెడ్డి నిర్వహించారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, మే13 ప్రభాతవార్త :**
స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన కేంద్రంలోని రిజర్వాయర్ కట్టవద్ద గల హనుమాన్ గుడివద్ద ఆదివారం నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని హనుమాన్ భక్తమండలి బాధ్యులు కోరారు. ఈ మేరకు శనివారం వారు మాట్లాడుతూ జయంతి వేడుకలను నిర్వహించడానికి ఎండకు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చలువ పందిళ్లు వేయడం జరిగిందన్నారు. వేడుకలలో భాగంగా గుడిదగ్గర నుంచి రైల్వే గేటు మొదలుకొని బస్టాండ్ వరకు పెద్దఎత్తున స్వామివారి శోభాయాత్రను నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఐదువేల మంది భక్తులకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని, కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి గోనెల ఎల్లయ్య, ఇల్లందుల ప్రసాద్, బంగ్లా శ్రీనివాస్, గోనెల రాజేందర్, ముగ్దుంపురం కిశోర్, భక్తమండలి బాధ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్ర తెలంగాణ



**రఘునాథపల్లి, మే13 ప్రభాతవార్త :**
సీఎం కేసీఆర్ తెలంగాణలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శనివారం మండలంలో నూతనంగా ఏర్పడిన రమారావు బంగ్లా గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకొరకు ముఖ్య అతిథజగా ఎమ్మెల్యే రాజయ్య హాజరై ఎంజీఎననఆర్ ఈజీఎస్ నిదుల నుంచి పదిలక్షల రూపాయలతో చేపట్టిన సీసీరోడ్డుపనులు అదేవిధంగా ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ నిధుల నుంచి రూ.20లక్షలు అంచనా వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి సర్పంచ్ బక్క యాదగిరి అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్‌రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.కుమార్‌గౌడ్, మహిళా ఇన్‌చార్జి మడ్లపల్లి సునీత, మార్కెట్ వైస్‌చైర్మన్ విజయ్, పీఏసీఎస్ చైరమనన చీమలపాటి రవీందర్, తిప్పారపు మమత, నామాల బుచ్చయ్య, రమ్య, మమత, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

# ట్రాక్‌షీట్లను వెంటనే అప్‌డేట్ చేయాలి

**-ఆర్డీవో కృష్ణవేణి**



**స్టేషన్‌ఘన్‌పూర్, మే13 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని విశ్వనాథపురం, స్టేషన ఘన్‌పూర్‌లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు సెంటర్లను అలాగే శివునిపల్లిలోని ఓడీసీ ఎంఎస్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ శనివారం సందర్శించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా తేమశాతం తక్కువగా ఉన్నటువంటి ధాన్యాన్ని వెంటనే కాంటా వేసి కేటాయించిన మిల్లులకు పంపించాలని నిర్వాహకులకు సూచించారు. 41కిలోల కంటే ఒక్క కిలో కూడా అదనంగా కాంటా వేయవద్దని తెలిపారు. ట్రాక్‌షీట్లను వెంటనే అప్‌డేట్ చేయాలని, లోడైన ధాన్యం దిగుమతిలో మిల్లర్లు ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళ ఇన్‌చార్జిగా మడ్లపల్లి సునీత



**రఘునాథపల్లి, మే13 ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ మహిళ ఇన్‌చార్జిగా రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామానికిచెందిన మడ్లపల్లి సునీతను నియమించారు. శనివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రెండోసారి నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జిగా నియమించినందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు మడ్లపల్లి సునీత కృతజ్ఞతలు తెలియచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను పల్లెపల్లెకు వివరిస్తూ పార్టీ ని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే రాజయ్య చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు వివరిస్తూ రాజయ్య గెలుపుకోసం కృషిచేస్తానని తెలిపారు.

# రెండోరోజు కొనసాగిన వినోద్ జోడోయాత్ర



**స్టేషన్‌ఘన్‌పూర్, మే13 ప్రభాతవార్త :**
ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ చేపట్టిన హాత్‌సే హాత్ జోడో యాత్ర రెండోరోజు శనివారం మండలంలోని నమిలిగొండ, పాముసూరు గ్రామాలలో కొనసాగింది. ఈసందర్భంగా వినోద్ మాట్లాడుతూ ఇటీవల రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేసిన హాత్‌సే హాత్ జోడో యాత్ర తనకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. అందుకే తనవంతుగా ఆ యాత్ర చేస్తు ఇంటింటికి బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలతోపాటు రాహుల్‌గాంధీ సందేశ యాత్ర ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషనన విషయాలను వివరించడం జరుగుతుందన్నారు. శ్రీరాముని పేరుతో లబ్ధిపొందాలని ప్రయత్నించిన బీజేపీ పార్టీకి కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌పార్టీని గెలిపించి తగిన బుద్ధిచెప్పారన్నారు. కార్యక్రమంలో పోలెపల్లి సంపత్‌రెడ్డి, ఐలపాక సుదర్శనం, రాజారపు ఏలియా, శ్యామ్, జీడి రామచంద్రం, చేపూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

# సర్పంచ్ కుమార్తై వివాహానికి పలువురు హాజరు



**ఓదెల,ప్రభాతవార్త :** ఓదెల మండలం కొమిరె గ్రామ సర్పంచ్ మూల ఉమామహేశ్వరి - ప్రేమ్ సాగర్‌రెడ్డి కుమార్తై వివాహము హనుమకొండ జిల్లా మడికొండ ఆర్ఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజరెడ్డి - వినీత్‌రెడ్డిల నూతన వివాహ జంటను ఆశీర్వదించిన వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎంఏ భారీ,పెద్దపల్లి జోనల్ రిటైర్డ్ డిసిపి టి సుదర్శన్,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యేలు బిరుదు రాజమల్లు, విజయరమణారావు,ఓదెల మాజీ జెడ్పిటిసి రెడ్డి స్వరూప- శ్రీనివాస్ గౌడ్,సుల్తానాబాద్ జెడ్పిటిసి మినుపాల స్వరూప- ప్రకాశరావు, కాల్వశ్రీరాంపూర్ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గొపగాని సారయ్య గౌడ్, కాల్వశ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్యగౌడ్,సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్,పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.రవీందర్,ఓదెల మండలం సర్పంచుల ఫక్షరం అధ్యక్షులు ఆళ్ల రాజిరెడ్డి,ఒజ్జ శ్రీనివాస్,పిట్టల రవికుమార్,బోడకుంట చిన్న స్వామిలతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీ సీలు, పలువురు నాయకులు, అధికారులు, ప్రజాప్రతి నిధులు హాజరైనారు.

# మంగపేటలో లారీ ఢీకొని ద్విచక్రదారుడు మృతి



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** లారీ ఢీకొని ద్విచక్రదారుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మంగపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన బండి సతీష్‌గౌడ్ 26 మంగపేటలో హార్వెస్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ద్విచక్ర వాహనం బండి సతీష్‌గౌడ్ పొలము నుండి మంగపేటలోని తన ఇంటికి ద్విచక్ర వాహనం ద్వారా పోతుండగా పెద్దపల్లి నుంచి మంగపేటకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రమునకు వచ్చే లారీ మంగపేట వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ప్రమాదవశాత్తు రహదారిపై లారీ ద్విచక్ర వాహనమును ఢీ కొట్టింది.దీంతో ద్విచక్ర వాహనం పైన బండి సతీష్‌గౌడ్ తలపగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయంపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య మౌనికతో పాటు ఇద్దరు కూతుళ్ల హాన్సిక,సాత్వికలు ఉన్నారు. చిన్న వయసులోనే లారీ ఢీకొని సతీష్‌గౌడ్ మృతి చెందడంతో మృతుని భార్య పిల్లలతో పాటు కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు పలువురు హృదయాలను కలిసి వేసింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మూడపల్లి గ్రామ శివారులో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని జోగాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ రాజ్ మహమ్మద్(50) మృతి చెందాడు. మూడపల్లి చర్చి వద్ద రోడ్డుపైన ఆయిల్ ట్యాంకర్ వాహనం నిలపడంతో జోగాపూర్ నుండి వేములవాడకు వెళ్తున్న రాజ్ మహమ్మద్ లారీని గమనించకపోవడంతో లారీని ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబు సంఘటన స్థలానికి చేరుకొని 108 కి సమాచారం ఇచ్చినప్పటికీ అరగంట వరకు రాకపోవడంతో రాజ్ మహమ్మద్ ప్రాణాలు విడిచాడు. ఆయిల్ లారీ నిర్లక్ష్యంతోనే రాజ్ మహమ్మద్ మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య కుకురాబీ, ఇద్దరు కుమారులు ఉన్నారు. శవాన్ని సిరిసిల్ల ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పిటిసి



**ముత్తారం, ప్రభాతవార్త.** ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన నాంసాని రమేష్ పుష్పలత దంపతుల కుమారుడు సునీల్ కుమార్ కావ్య శ్రీ వివాహ వేడుకల్లో మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ శనివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు బక్కతట్ల కుమార్, లక్కం ప్రభాకర్, చెలుకల జితేందర్ తదితరులున్నారు.

# నవగ్రహ ప్రతిష్ఠాపన కరపత్రాల ఆవిష్కరణ



**ముత్తారం, ప్రభాతవార్త.** ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయంలో ఈ నెల 16, 17 తేదీల్లో ప్రతిష్టా పనాచార్యులు కె.శ్రీనివాసా చార్యులు ఆధ్వర్యంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను పిఏసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి, రైతు బంధు మండల సమితి అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాదాసి రమేష్, దామరకొండ బుచ్చయ్య, వీరగోని సారయ్య, కనవేన రవి, బర్ల కొమురయ్య, కాసిపేట మధునయ్య, చంద్రమౌళి, పంజాల నరేష్, చిలువేరి సది, కిలిశెట్టి సదానందం, దొంతరవేన రాజయ్య, అగ్గిమల్ల కొమురయ్య, కొమ్మనవేన విజయ్‌కుమార్ తదితరులున్నారు.

## పాలకుర్తి వార్త

### హనుమాన్ భక్తుల ఇరుముడులు



**చెన్నారావుపేట, మే, 13, ప్రభాతవార్త** హనుమాన్ భక్తులు శనివారం ఇరుముడుల కార్యక్రమం నిర్వహించారు. గత కొన్ని రోజుల పాటు కొనసాగిన హనుమాన్ మాలాదారులు హనుమాన్ ఈ నెల 14 హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మాల విరమణ చేయనున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రం చెన్నారావుపేటలో రామాంజనేయ ఆలయం వద్ద గురుస్వాముల ఆధ్వర్యంలో స్వాములు ఇరుముడులు చేపట్టారు. ఇందుకోసం ఉదయమే వారి వారి కుటుంబ సభ్యులు బందువులు, ఆలయం వద్దకు తరలివచ్చారు. ముందుగా స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇరుముడులతో మాలావిరమణకై పలు ప్రాంతాల్లోని ఆయాల వద్దకు తరలివెళ్లారు.

### తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేసింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వస్తుందని టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ అన్నారు. శనివారం గోవిందరావుపేట మండల కేంద్రం, పసరా గ్రామల్లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తూ మండల నాయకుల సమక్షంలో బాలసంచా పేలుచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ విచ్చేసి కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు ప్రజల గెలుపు అని, తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇదే పునరావృతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, ఎస్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతి, జిల్లా నాయకులు కణతల నాగేందర్‌రావు, పాలడుగు వెంకటకృష్ణ, జెట్టి సోమయ్య, సూదిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, పాశం మాధవరెడ్డి, ఎంపీటీసీ గోపిదాసు, ఏడుకొండలు, బీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన రవి, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర్‌రావు, బద్దం లింగారెడ్డి, వేల్పుగొండ ప్రకాష్, జంపాల చంద్రశేఖర్, పాలెం యాదగిరి, మిరియాల యాదగిరిరెడ్డి, కొల్లు శ్రీనివాస్‌రెడ్డి, మేడ సైది రెడ్డి, చేరుకుల సురేష్, జక్కు రణదీప్, గాంధర్ల వేణు, తండా రవి, తండా కృష్ణ, చింతపండు లక్ష్మీనారాయణ, సామ సమ్మిరెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, సూదిరెడ్డి జయమ్మ, పులుసుం లక్ష్మీ, చొప్పదండి వసంత, రమ తదితర నాయకులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కేసీఆర్ బెదిరింపులకు కార్యదర్శులు బయపడద్దు

*భూపాలపల్లి, మే13, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం స్పందించి జూనియర్ కార్యదర్శులను క్రమబద్దీకరణ చేయాలని, జీవో విడుదల చేసి వారిని జీపీలకు పంపాలని వైఎస్సార్ టీపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో పంచాయతి కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు శనివారం మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతి కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతి కార్యదర్శులు విధుల్లో చేరకుంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతుందని, ప్రభుత్వం ఇటువంటి బెదిరింపులు మానుకొని వారి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్‌సి ద్వారా కొలువులు సాధించిన వారిపైనా ప్రభుత్వం అణచివేత దోరణి అవలంబించటం సరికాదని అన్నారు. మూడేళ్ల తర్వాత వారి సర్వీసును రెగ్యూలర్ చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి ఆ తర్వాత మరో ఏడాది పొడిగించిందని అన్నారు. నాలుగేళ్ల తర్వాత డిమాండ్ చేస్తే వారి సమస్యను పరిష్కరించకుండా బెదిరింపులకు గురి చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వంకు చిత్తశుద్ది ఉంటే వారిని రెగ్యూలర్ చేయాలని, లేని పక్షంలో వైఎస్సార్ టీపీ వారి ఆందోళనకు మద్దతుగా పోరాట కార్యక్రమాల్లో పాల్గొంటుందని ప్రకటించారు. నాయకులు మధుకర్‌రెడ్డి, మోహన్, క్రాంతి, రమేష్, శ్రీనివాస్, రవి, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పట్టణ కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, మే13, ప్రభాతవార్త*




భారత మహిళా సమాఖ్య పట్టణ కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. భూపాలపల్లి పట్టణంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో శనివారం పట్టణ మహాసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షురాలిగా పుప్పాల వనిత, కార్యదర్శిగా పొనగంటి లావణ్య, ఉపాధ్యక్షురాలిగా గొట్టే సుమలత, సహాయ కార్యదర్శిగా ఆకునూరి మమత, పెద్దమాముల సంధ్య, పల్లెర్ల రజిత, కోశాధికారిగా పోతుగంటి స్వప్నతో పాటు మొత్తం 41 మంది కార్యవర్గంను ఎన్నుకున్నారు.

## ఫోటో జర్నలిస్టులకు ఘన సన్మానం

*భూపాలపల్లి, మే13, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకులను శనివారం పట్టణంలో స్థానిక జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జాలిగం రాజు, ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి బంద మోహన్, సహాయ కార్యదర్శి దండుగుల అశోక్, కోశాధికారి కారుకూరి సతీష్‌లను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సామల శ్రీనివాస్, జల్ది రమేష్, బెల్లం తిరుపతి, మంతెన సమ్మయ్య, ఎడ్ల సంతోష్, పసుపుల రాజు, అంబాల సంపత్, అడ్డగట్ల శ్రీధర్, కడపాక రవి, రజనీకాంత్, నరేందర్, పవన్, ప్రణయ్ పాల్గొన్నారు.

## కర్ణాటకలో విజయంతో కాంగ్రెస్ సంబరాలు

*భూపాలపల్లి, మే13, ప్రభాతవార్త*

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని, వచ్చే డిసెంబర్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఇటువంటి ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భూపాలపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వీట్లు పంచి బాణసంచా పేల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్వేష పూరిత రాజకీయాలకు కర్ణాటక ప్రజలు చరమగీతం పాడారని, రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని అన్నారు. టీపీసీసీ సభ్యుడు చల్లూరి మదు, నాయకులు పసునూటి రాజేందర్, అజ్మీర జంపయ్య, వెంపటి భువనసుందర్, బట్టు కర్ణాకర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, బుర్ర కోంరయ్య, బేతెల్లి మధుకర్‌రెడ్డి, పొనగంటి శ్రీనివాస్, బొతు రాకేష్, కాగితోజు రమణాచారి, పిప్పాల రాజేందర్, అర్జున్, మహేందర్, రజనీకాంత్, రంజిత్, హఫీజ్, వెంకియాదవ్, సతీష్, నానీ పాల్గొన్నారు.



## శ్రీకృష్ణ యాదవ సంఘం యూత్ అధ్యక్షునిగా బక్కతట్ల రాజశేఖర్ ఎన్నిక

*రాయపర్తి, మే 13, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో శ్రీకృష్ణ యాదవ సంఘం యూత్ అధ్యక్షునిగా బక్కతట్ల రాజశేఖర్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాయపర్తి మండల కేంద్రంలోని యాదవ యూత్ సభ్యులు అంగడి ప్రాంతంలో సమావేశం ఏర్పాటు చేసుకొని బక్కతట్ల రాజశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన రాజశేఖర్ మాట్లాడుతూ యాదవ కులస్తుల సమస్యలపై పోరాటం చేస్తూ, సంఘ అభివృద్ధికి పాటుపడతానని, నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. శ్రీకృష్ణ యాదవ సంఘం యూత్ సభ్యులు మంచాల సుమన్, పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ జయంతి

*పాల్వంచ, మే 13 - ప్రభాతవార్త:*

హనుమాన్ జయంతి సందర్భంగా పాల్వంచలోని భజన మందిరంలో ఉన్న దశావతారముల శ్రీ సీతారామాలయంలో హనుమాన్ ఛాలీసా సూర్యాపేట కళాకారులచే ఏర్పాటు చేయబడిందని, ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకు అనేక అవార్డులు పొందిన చిన్నారులు దాక్షిని, శ్రీహిత, జశ్వితతో చక్కటి హనుమాన్ ఛాలీసాతో పాటు రామగానం చేసే ప్రదర్శన ఉంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని పారాయణంలో పాల్గొనాలని చెప్పారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాల్వంచ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలువాది ప్రకాష్ తెలిపారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ సీట్లు సాధించడం పట్ల సంబురాలు

*చంద్రుగొండ, మే 13 - ప్రభాతవార్త:*

చంద్రుగొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సంబురాలుజరిగాయి. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ సీట్లు సాధించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బాణసంచాల కాలుస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. కర్ణాటకలో పార్టీ మెజార్టీ సీట్లు రావడంతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తాయని మండల సీనియర్ నాయకులు, జెడ్పీటీసీ వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ బాబు, రమణ, షాబీర్ హుస్సేన్, రామకృష్ణ, కేశబోయిన నర్సింహారావు, మదార్ సాహెబ్, మనోహర్, బొర్రా సురేష్, కృష్ణవేణిలు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేసి అభివృద్ధి చేయాలి

*జూలూరుపాడు, మే 13 - ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేసి అభివృద్ధి చేయాలని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావును సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గోపాలరావు వినతి పత్రాన్ని అందించారు. శనివారం జూలూరుపాడు వచ్చిన హెల్త్ డైరెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. మండల ప్రజలకు సరైన వైద్య సేవలు అందుబాబటులో లేవని, పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేయడం వల్ల నాణ్యమైన వైద్యం అందే అవకాశం ఉందని అన్నారు.

# చారిత్రాత్మక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**-బిపి మండల్ విగ్రహ విష్కరణ ప్రతుల ఆవిష్కరణ**

*మల్హర్‌రావు, మే 13, ప్రభాతవార్త*

మంథని పట్టణంలో ఈనెల 16న పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు ఆధ్వర్యంలో బిపి మండల్ విగ్రహవిష్కరణ చేయడం చారిత్రాత్మకమైన కార్యక్రమం అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం మండలకేంద్రమైన తాడిచర్లలో బిపి మండల్ విగ్రహ ఆవిష్కరణ వాల్ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..బిపి మండల్ విగ్రహవిష్కరణ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా జరుగలేదని, రాష్ట్రంలో ప్రప్రథమంగా బీసీ వర్గాల కోసం ఎంతో కృషి చేసినందుకు కృతజ్ఞతగా మొదటిసారిగా జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు బిపి మండల్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం చారిత్మాకమైన కార్యక్రమం అని అన్నారు. ఈమహత్తర కార్యక్రమన్ని మండలంలోని అన్ని పార్టీలలో ఉన్న బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవ రెడ్డి, రైతు సమన్వయ మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ రావు, పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, రైతు సమన్వయ మం దల అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ రావు, పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, బీసీసెల్ మండల అధ్యక్షుడు గుమ్మడి రవి, కాళేశ్వర ఆలయ డైరెక్టర్ బండి రాజయ్య, నాయకులు చెప్యాల రామారావు, బూడిద మల్లేష్, కోట రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సమ్మయ్య నాయక్, రాజేశ్వర్‌రావు, లక్ష్మణ్, సాంభయ్య, కామ బాపు, అన్నంనేని మధు, తాండ్ర మల్లేష్, మంథని సమ్మయ్య, రాజు, నార రమేష్, పురుషోత్తం రావు తదితరులు పాల్గొన్నారు.



# బెల్లయ్య నాయకత్వంలో విజయోత్సవ ర్యాలీ

ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్

కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడంతో మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో అదివాసీ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు బెల్లయ్యనాయక్ అధ్వర్యంలో శనివారం భారీ స్థాయిలో విజయోత్సవ ర్యాలీ చేపట్టారు.పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రదర్శనలు డ్యాన్స్ లు నృత్యాలు చేస్తూ నెహ్రూసెంటర్‌వరకు సాగింది.నెహ్రూసెంటర్‌లో టపాసులు పేల్చి స్వీట్లు పంచారు.కర్నాటకలోని కొన్నినియోజకవర్గాలకు బెల్లయ్యనాయక్ ఇన్‌చార్జీగా బాధ్యతలు చేపట్టిన చోట కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందటంతో మానుకోటలోని కాంగ్రెస్ కార్యకర్తలు బెల్లయ్యనాయక్‌కు స్వీట్లు తినిపించారు.ఈ సందర్భంగా



బెల్లయ్యమాట్లాడుతూ బిజెపి ప్రజలను ఎంతగా రెచ్చగొట్టినా తీర్పు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చారని తెలిపారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీ ,కాంగ్రెస్ వైపుగా చూస్తున్నారని అందుకు కర్నాటక ఎన్నికలే తార్కాణమని 136 స్థానాలు ఇచ్చితిరుగులేని మెజార్టీ ఇచ్చిన కర్నాటక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కూడా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు .ఈ విజయోత్సవంలో మాజీజడ్‌పిటిసి జిన్నారెడ్డి



పద్మజా వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

బయ్యారంలో

బయ్యారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు టపాసులు పేల్చి స్వీట్లు పంచారు.ప్రజలు కాంగ్రెస్ వైపుగా చూస్తున్నారని అందుకు కర్నాకట ఫలితాలే నిదర్శనమని తెలిపారు.ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కర్నాటకలోని ప్రజలు తిరుగులేని మెజార్టీని ఇచ్చారని అన్నారు.

## కర్ణాటకలో విజయంపై సంబరాలు

మహబూబాబాద్, మే13, ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యాలయంలో కర్ణాటకలో కాంగ్రెస్ విజయంతో సంబరాలు జరుపుకున్నారు. డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ భూక్య మురళీనాయక్‌ల ఆదేశాల మేరకు డిసిసి కార్యాలయం నుండి మధర్‌థెరిస్సా సెంటర్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు గంధసిరి శ్రావణ్ మాట్లాడుతూ.. ప్రజల్లో కాంగ్రెస్‌పార్టీపై ఆధరణ ఉందడానికి ఈ విజయం నిదర్శనం అన్నారు. బిజెపి పాలనలో అన్నివర్గాలకు తీరని



అన్యాయం జరిగుతుందని కర్ణాటక ప్రజలు భావించి కాంగ్రెస్‌కు పట్టంకట్టారన్నారు. బిజెపి మద్యం, డబ్బు, రాజకీయ పలుకుబడితో ఎన్ని పలోభాలకు లోనుచేసిన ప్రజలు మాత్రం అన్నింటిని తిప్పికొడుతూ కాంగ్రెస్‌కు ఘన విజయాన్ని అందించారన్నారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలో అన్నివర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని భావించి ప్రజలు ఈ విజయానికి దోహదపడ్డారన్నారు. జోడోయాత్రతో రాహుల్ గాంధీ ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడంతో ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఏర్పడిందన్నారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అందరికి న్యాయం జరిగేలా చూస్తామని హామి ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో దేశంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఇంతటి ఘనవిజయాన్ని అందించిన కర్ణాటక ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు, చెలమల నారాయణ, కోడి శ్రీను, తాళ్లపల్లి జగన్, ప్రసాద్, రవి, సుదర్శన్, పాషా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్, తొర్రూరు

## చరణ్‌సింగ్‌ను అరెస్ట్‌చేయాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే13, ప్రభాతవార్త

మైనర్‌తో సహా ఏడుగురు రేజర్లపై లైంగిక వేదింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నర్సు, కోశాధికారి ఆలకుంట్ల సాయిలు, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉమ్మగాని సత్యం, రైతుసంఘం పట్టణ కార్యదర్శి హేమానాయక్‌లు డిమాండ్ చేశారు. శనివారం శరణ్‌సింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బిజెపికి చెందిన నాయకులు హత్యలు, అత్యాచారాలు, దోపిడిలు చేస్తున్నా వారిని రక్షించుకోవడం కోసమే మోడీ పాలనను కొనసాగిస్తున్నారని, ప్రజారక్షణ కోసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంశాఖమంత్రి అమిత్‌షా ఆదీనంలో ఉన్న ఢిల్లీ పోలీసులు బిజెపికి తొత్తులుగా మారి నేరం చేసిన శరణ్‌సింగ్‌ను అరెస్ట్‌చేయకుండా కేవలం ఎఫ్‌ఐఆర్‌ను నమోదు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. వెంటనే అతన్ని అరెస్ట్‌చేసి జైలుకు పంపాలని, పార్టీ పదవుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం పోరాడుతున్న రేజర్లకు ఎస్‌కెయం మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, గణేష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల సంబరాలు

### - కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపై మానుకోటలో విజయోత్సవ ర్యాలీ

మహబూబాబాద్, మే13, ప్రభాతవార్త

కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని సాదించడంతో మహబూబాబాద్ కాంగ్రెస్ నేత, జాతీయ ఆదివాసి ఉపాధ్యక్షుడు తేజావత్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో శనివారం నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు. క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీగా నెహ్రూసెంటర్ వరకు వచ్చి నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం టపాసులు పేల్చి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, డబ్బులతో కొనాలని చూసినా కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. కాంగ్రెస్‌పార్టీని గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. మోడీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో 26రోడ్‌షో చేయలేదు కాని కర్ణాటకలో 26కిలోమీటర్ల మేర రోడ్‌షో చేసినా మోడీ మాటలు మోసపూరితమైనవని ప్రజలు తిప్పికొట్టారు. మోడీ ప్రచారం చేసినా ఏ ఒక్క నియోజకవర్గం కూడా గెలువలేదని ఎద్దేవా చేశారు. దేశ ప్రధాని మాటలు కూడా నమ్మశక్యంకానివని కర్ణాటక ప్రజలు తెలుసుకున్నారన్నారు. బిజెపి పార్టీ కుల,మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని చూసినా అవి ఫలించలేదన్నారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలో తలపెట్టిన భారత్ జోడోయాత్ర ద్వారా ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామి ఇవ్వడంతో పార్టీపై ప్రజలకు నమ్మకం బలపడింది. అందుకే ఇంత భారీ మెజార్టీ వచ్చిందన్నారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల వంటి వాటి ధరలు ఆకాశాన్నంటుతాయని అందుకే ప్రజలు బిజెపికి తగిన బుద్ది చెప్పారన్నారు. దేశసంపదను కార్పోరేట్ శక్తులకు అప్పగించడాన్ని కర్ణాటక ప్రజలు బిజెపికి వ్యతిరేకంగా తీర్పుఇచ్చారు. దేశం మొత్తం బిజెపి నిరంకుశ పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ ఉత్సాహంతో తెలంగాణలో జరుగబోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాదిస్తుందని



ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో కూడా బిజెపి డబ్బు ప్రభావం చూపినా తెలంగాణ ప్రజలు కర్ణాటక మాదిరిగానే తీర్పు ఇస్తారన్నారు. బిజెపి పార్టీ పతనం కర్ణాటక నుండి మొదలైందని రాబోయే ఎన్నికల్లో తెలంగాణ, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, హర్యాన రాష్ట్రల్లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. భావిభారత ప్రధానిగా రాహుల్‌గాంధీకి పట్టంకట్టడానికి దేశ ప్రజలు సిద్దంగా ఉన్నారని బెల్లయ్యనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లూనావత్ రాధ, ఓబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న, మాజీ జెడ్పిటిసి పద్మజవెంకటేశ్వర్లు, యుగేందర్‌రెడ్డి, బొడ రవి, శ్రీను, సురేష్, చారి, గాడిపెల్లి శ్రీను, కర్ణాకర్, ఐలయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయం గెలిచింది



డోర్నకల్, మే13, ప్రభాతవార్త

న్యాయం ఎన్నటికి ఓడిపోదని దానికి కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయమే నిదర్శనమని డోర్నకల్ కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యులు నెహ్రూనాయక్ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయం సందర్భంగా శనివారం మసీదు సెంటర్‌లో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్ణాటకలో బిజెపి రాక్షస పాలన నుండి ప్రజలు కాంగ్రెస్ విజయంతో బయటపడ్డారన్నారు. కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న బిజెపిని ప్రజలు బొందపెట్టారన్నారు. కర్ణాటక మాదిరిగా రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శీలం శ్రీను, పట్టణ అధ్యక్షుడు తారాచంద్, హరికృష్ణ, జగదీష్, రాజ్‌పుత్, పకీర, అనిల్, శ్రీను, భావ్‌సింగ్, వీరస్వామి, ప్రవీణ్, విజయ్, రామకృష్ణ, నరేష్, రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

దేశంలోని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా క్షీణించిపోతున్న తరుణంలో ఇటీవల జరిగిన కొన్ని రాష్ట్రాల ఎన్నికల్లో కొంత కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు అనుకూలంగా తీర్పు ఇవ్వగా దానిలో భాగంగా ఎంతో ఉత్కంఠ లేపిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మెజార్టీ రావడంతో నాయకులకు ఎంతో ఉత్సాహాన్ని నింపింది. రాష్ట్రంలో త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని నాయకులు ధీమా వ్యక్తంచేస్తున్నారు. అయితే శనివారం కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందగా మండలంలోని రెడ్యాల గ్రామంతోపాటు వివిధ గ్రామాల్లో రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామ నాయకులు భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తిరెడ్డి, వీరేందర్, నర్సింగ్ శ్రీనివాస్‌యాదవ్, మల్లయ్య, లక్ష్మయ్య,



నరేష్, సుమన్, వార్డు సభ్యులు రవి, నాగేష్, యాకయ్య, బాబు, వీరయ్య, వీరేందర్, నర్సన్న తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

కురవి, మే13, ప్రభాతవార్త



బిఆర్‌ఎస్‌పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారిని కంటికిరెప్పలా కాపాడుకుంటామని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం బీల్యాతండలో అరుణ దశదినకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంత్రి వెంట డాక్టర్ నెహ్రూరాథోడ్, జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి, కొప్పుల వెంకట్‌రెడ్డి, ఐలి నరహరి, జగదీష్, నెహ్రూనాయక్, బోడ శ్రీను, సుందర్‌నాయక్, బత్తిని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో గెలుపుపై కాంగ్రెస్ సంబురాలు

నెల్లికుదురు, మే 13, ప్రభాతవార్త





కర్ణాటకలో కాంగేస్ పార్టీకి పూర్తి మేజారిటీ రావడంతో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆల్ఇండియా ఆదివాసుల ఉపాధ్యక్షులు తేజావత్ బెల్లయ్యనాయక్‌తో కలిసి బాణాసంచ కాల్చి, మీఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాహుల్‌గాంధీ నేతృత్వంలో నేడు కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినట్లుగానే, రాబోవు



రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ప్రజలతోపాటు ప్రతి కాంగ్రెస్‌కార్యకర్త సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ, జిల్లా నాయకులు ఎదెళ్ళ యాదవరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బైరు అశోక్, శ్రీపాల్‌రెడ్డి, వీరన్న నాయక్, కిషన్ నాయక్, వరిపెల్లి పూర్ణచందర్, తూళ్ళ ప్రణయ్, గుగులోతు బాలాజీ నాయక్, గొల్లపెల్లి ప్రభాకర్, నలుగు పూర్ణచందర్, పులి శ్రీనివాస్, మద్ది రాజేష్, ఆకుల కోంరెల్లిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

### ఇనుగుర్తిలో..

ఇనుగుర్తి : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో 136 స్దానాలు గెలిసి కాంగ్రెస్ ప్రభుత్వం హస్తగతం చేసుకున్న సందర్భంగా జోష్‌లో మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బాణాసంచ కాల్చి, మిఠాయిలు పంచుతూ సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో బైరు అశోక్, కొట్టం చరణ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

### నర్సింహులపేటలో..

నర్సింహులపేట : కర్ణాటకతోపాటు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవ్వరు ఆపలేరని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పల్ల మాలతిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కర్ణాటకలో కాంగ్రేస్ పార్టీ గెలుపుపై బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, పెద్దనాగారం స్టేజీ సర్పంచ్ బొబ్బ సొమిరెడ్డి, పార్టీ నాయకులు రామకృష్ణ, ఖాన్, గుండగాని వెంకన్న, శ్రీకాంత్, రమేష్, అశోక్‌రెడ్డి, రామోజీ కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పేద రైతులకు లేగదూడెల పంపిణీ : ఆగర్వాల్

నెల్లికుదురు (పెద్దవంగర), మే 3, ప్రభాతవార్త





మహేశ్వరీ గోశాల ఆధ్వర్యంలో మండలంలోని అవుతాపురం గ్రామంలోని నిరుపేద రైతులకు తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా శనివారం 10 మంది రైతులకు ఇరువై లేగదూడెలను పంపిణీ చేశారు. లేగదూడెలను పంపిణీ చేశారు. రైతులు లేగదూడెలను మంచి సంరక్షణ చర్యలతో సాదుకోవాలని, ఒకవేళ గడ్డి కొరత ఉన్నట్టైయితే గోశాల తరుపున పశుగ్రాసం అందచేస్తామన్నారు. వచ్చేది బక్రిద్ పండుగ ఉన్నందున పశువులకు అక్రమంగా వధశాలలకు తరలిస్తే 1962కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పశువులను కాపాడుకోవాల్సిన బాద్యత రైతులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అవుతాపురం సర్పంచ్ మంజుల సుధాకర్, గోశాల ప్రతినిధి కిరణ్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఇనుగుర్తిలో..

ఇనుగుర్తి : పేద రైతులను ఆదుకునేందుకు ఉచితంగా లేగదూడెలను పంపిణీ చేస్తున్నట్లు తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ అన్నారు. మండలంలోని ఇనుగుర్తి శివారు తారాసింగ్ తండాలో మహాలక్ష్మి గోశాల ఆధ్వర్యంలో 10మంది రైతులకు ఇరువై లేగదూడెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద రైతులకు లేగదూడెలను పంపిణీ చేయడం వలన వ్యవసాయానికి కావల్సిన సహాజసిద్ద ఎరువు లేగదూడెల పేడతో తయారౌతుందన్నారు. దీనిని వ్యవసాయ క్షేత్రాల్లో ఉపయోగించడం వలన భూమి సారవంతమై పంట దిగుబడి పెరిగి, రైతులు ఆర్దికంగా ఎదుగుతారనేది తమ లక్ష్యం అన్నారు. రైతులు మేము కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోశాల కోఆర్డీనేటర్ దుర్గం రోజా, గ్రామ పెద్దలు చైర్మెన్ రవి, గోశాల ప్రతినిధులు తిరుపతిరెడ్డి, రమేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణలో కూడా కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తుంది

నడికూడ, ప్రభాతవార్త:



కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ గెలుపొందిన సందర్భంగా హన్మకొండ జిల్లా నడికూడ మండలం కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు బుర్ర దేవెందర్ ఆద్వర్యంలో మండల కే ం ద్రంలోని బసా ్టండ్ వద్ద కాంగ్రేస్ నాయకులు బాణసంచా కాల్చారు. ఈ సందర్బంగా దేవెందర్ మాట్లాడుతూ కరా ్ణటక ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అత్యదిక మెజారితో అధికారంలో రావడం జరిగింది రాహుల్ గాంది జోడో యాత్ర ఫలించిందని తెలంగాణలో కూడా రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రేస్ జెండా ఎగరబోతుందని అన్నారు. కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు పర్నెం మల్లారెడ్డి మాట్లాడుతూ అక్కడి బీజెపి పార్టీ అవినీతి పాలనను అంతుగట్టి కాంగ్రేస్ పార్టీకి పట్టం కట్టారని అలాగే తెలంగాణలో కూడా బీఆర్ఎస్ పార్టీ అవినీతి, దుర్మర్గపు పాలనను కూడా అంతమొందించి కాంగ్రేస్ పార్టీ అధికారంలోని వసు ్తందని అన్నారు. యావత్ భారతదేశంలో కూడా కాంగ్రేస్ జెండా ఎగువేసి రాహుల్ గాంది ప్రధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అద్యక్షుడు కట్కూరి దేవెందర్‌రెడ్డి, నడికూడ మండల ప్రధానకార్యదర్శి మలహాల్‌రావు, చాడ రవిందర్‌రెడ్డి, రాజు, సాంబరెడ్డి, శ్రీను, జీవన్‌రెడ్డి, చిరంజీవి, పల్లె రవి, రమేష్ తదితరులు

# నర్సులకు యూనిఫాం పంపిణీ

ఇనుగుర్తి, మే 13, ప్రభాతవార్త

అంతర్జాతీయ నర్సుల దినోత్సవంను పురష్కరించుకుని సమ్మిగౌడ్ పౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్దాపక అధ్యక్షులు, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ మండల కేంద్రంలోని పిఎచ్‌సీ నర్సులకు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్ఎస్ఎస్ మండల కన్వీనర్ దామరకొండ ప్రవీణ్, కొమ్ము రాహుల్, మదు, రాము, రాజు, వెంకన్న, అశోక్, నర్సయ్యలతోపాటు అస్పత్రి నర్సులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గండు బుచ్చయ్య సేవలు మరువలేనివి

నెల్లికుదురు, మే 13, ప్రభాతవార్త



బిసి నాయకులు కీ.శే గండు బుచ్చయ్య సేవలు మేచరాజుపెల్లి గ్రామప్రజలు మరువలేనివని మాను కోట ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌లు అన్నారు. శనివారం మండలంలోని మేచరాజుపెల్లి గ్రామంలో గుండు బుచ్చయ్య విగ్రహాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గ్రామానికి సర్పంచ్‌గా, ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ సొసైటీకి చైర్మెన్‌గా విశిష్ట సేవలను అందించడంతోపాటు గ్రామంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కోసం కృషిచేసిన ఆయన సేవలను గ్రామప్రజలు మరువలేరని, నేడు ఆయన విగ్రహాన్ని గ్రామంలో ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, వద్దిరాజు కిషన్, గ్రామసర్పంచ్ వెలిశాల లక్ష్మిదేవేందర్‌రావు, గండు బుచ్చయ్య కుటుంబసభ్యులు, గ్రామప్రజలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

దంతాలపల్లి, మే 13, ప్రభాతవార్త



మండలంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు. శనివారం నిర్వహించిన దాడుల్లో మండలంలోని పెద్దముప్పారంలో కొండా వెంకన్న ఇంట్లో సోదాలు నిర్వహించగా 8లీటర్ల గుడుంబా పట్టుబడిందని గు డుంబా కాచిన వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారుచేయడం నేరం అని ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలపై పల్లెబాట

తొర్రూరు రూరల్, మే 13, ప్రభాతవార్త



మహాత్మగాంధీ ఉపాధి హామి కూలీల సమస్యలపై పల్లెబాట కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అఖిలభాతర ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని చర్లపాలెం, చీకటాయపాలెం గ్రామాలల్లో పర్యటించి కూలీల సమస్యలు తెలుసుకున్నామన్నారు. గతంలో పనిచేసిన వారికి ఇంతవరకు వేతనాలు ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. పెరిగిన అన్నిరకాల ధరలను దృష్టిలో ఉంచుకొని రోజుకూలీ 600 ఇవ్వాలని, 200రోజుల పనిదినాలు కల్పించాలని అన్నారు. కూలీలకు అవసరమైన పనిముట్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో చింత నవీన్, గజ్జి యాకయ్య, చిన్న యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 15నుండి సిఎం కప్ క్రీడలు

దంతాలపల్లి, మే 13, ప్రభాతవార్త

ఈ నెల 15నుండి మండలంలో సిఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంపిపి ఓలాద్రి ఉమామల్లారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. 18సంవత్సరాలు నుండి 35సంవత్సరాల లోపు వయస్సు వారు ఈ పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ వంటి క్రీడలను నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తిగల యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9441635584పిఈటి ప్రవీణ్‌రెడ్డి, 9440138583 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# ప్రజలకు దగ్గరైన కాంగ్రెస్

కేసముద్రం, మే 13, ప్రభాతవార్త

కాశీ ్మర్ నుండి కన్యాకుమారి వరకు ఏఐసిసి నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర ఫలితంగానే ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారని, అదే నేడు కర్ణాటకలో పార్టీకి గెలుపును తెచ్చిపెట్టిందని కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు నేపథ్యంలో శనివారం కేసముద్రం లో ఆ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కూడా భారత్‌జోడో యాత్రతో పాటు టిపిసిసి అధినేత రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్‌సేహాత్ జోడో యాత్ర కూడా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిందని, ఇక్కడ కూడా కాంగ్రెస్ అధికారం లోకి రావడం ఖాయమని అన్నారు.



ఈ సందర్భంగా అంబేడ్కర్ సెంటర్‌లో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో నాయకులు తోట వెంకన్న, అల్లం నాగేశ్వర్‌రావు, సత్యానందం, బాలునాయక్, అయూబ్‌ఖాన్, సతీష్, ఎల్లగౌడ్, గుగులోతు వెంకన్న, గణేష్, ముజ్జు, మహేందర్, శ్రీహరి, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో కాంగ్రెస్ సంబురాలు



గూడూరు, మే 13, ప్రభాతవార్త

కరా ్ణటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటి సీట్లు సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న క్రమంలో గూడూరులో కాంగ్రెస్ శ్రేణులు శనివారం విజయోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం నుండి బసా ్టండ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణి చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాం గ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తుంద న్నారు. కార్యక్రమంలో గూడూరు బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామిలతో పాటు ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మండలంలోని గుండెంగ, గాజులగట్టు గ్రామాల్లో కూడా విజయోత్సవం

# దంపతులకు జడ్పిఫ్లోర్‌లీడర్ ఆశీర్వాదం

చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త

నూతన దంపతులను జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న శ్రీనివారం ఆశీర్వదించారు. స్థానిక కట్టయ్యపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఎడ్ల మంజుల మల్లయ్య దంపతుల కుమారుడు ప్రశాంత్ సాయి, కరుణ వివాహ వేడుకల రిసెప్షన్ తిమ్మరాయిని పహాడ్‌లో శనివారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న జడ్పి ఫ్లోర్‌లీడర్ దంపతులను ఆశీర్వదించారు. అలాగే మండలంలోని అమృతండా గ్రామంలో బిఆర్‌ఎస్ కార్యకర్త భూక్య లాల్‌సింగ్ స్వాతి దంపతుల కుమారుడు విజయ్ స్వాతిల వివాహ వేడుకకు హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, రైతుబంధు జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జున్నుతుల రాంరెడ్డి, కంది కృష్ణ చైతన్య, పాపయ్యపేట గ్రామ పార్టీ అద్యక్షుడు బుర్ర సుదర్శన్‌గౌడ్, కందకట్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పరపల్లిలో..**

ఉప్పరపల్లి గ్రామంలో దేన బోయిన రంజిత్ మన్విత వివాహ



వేడుకలు శనివారం జరిగాయి. ఇందులో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, డిసిసిబి డైరెక్టర్ సొసైటి చైర్మన్‌లు దొంగల రమేష్, మురహరి రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అందె వెంకటరాములు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త

మండలంలోని పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శనివారం సాయంత్రం తిరిగి విదుల్లో చేరారు. ప్రొఫేషన్ పిరియెడ్ పూర్తికాగానే అందరిని రెగ్యూలరైజేషన్ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇచ్చిన హామి నిలబెట్టుకోలేదని న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ పంచాయతీ కార్యదర్శులు సుమారు రెండు వారాల నుండి విధులను పక్కనపెట్టి నిరవదిక సమ్మెకు బయల్దేరారు. దీంతో గ్రామాల్లో ఎక్కడి పనులు అక్కేడే నిలిచిపోయాయి. కాగా తక్షణమే విధుల్లో చేరాలని లేని పక్షంలో విధుల నుండి తొలగించడం జరుగుతుందని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గత్యంతరం లేక పంచాయతీ కార్యదర్శులు శనివారం సాయంత్రం తిరిగి విదుల్లో చేరుతున్నట్లు అట్టి సందేశాన్ని మండల పరిషత్ కార్యాలయానికి వాట్సాప్ ద్వారా అందించారు. కాగా మండలంలో 30 గ్రామ పంచాయతీలకు గాను 9మంది రెగ్యూలర్ కార్యదర్శులు ఉండగా 21మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారని ఎంపిడివో భారతి తెలిపారు. సమ్మెకు వెళ్లిన వారిలో తిరిగి 20మంది విదుల్లో చేరడం జరిగిందన్నారు.

## బాలాజీ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**-స్కానింగ్ సెంటర్ సీజ్**



నర్సంపేట, మే 13, ప్రభాతవార్త

పట్టణంలోని నెక్కొండ రోడ్డులో ఉన్న బాలాజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని శనివారం జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న స్కానింగ్ సెంటర్‌ను సీజ్ చేశారు.ఇదిలా ఉండగా గత కొన్ని రోజుల నుంచి ఈ ఆసుపత్రిలో నిబంధనలకు విరుద్దంగా స్కానింగ్‌లు చేస్తూ బృణ హత్యలకు పాల్పడుతున్నారనే డాక్టర్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులలో స్కానింగ్‌ల పేర బృణ హత్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఆయనతో పాటు డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో ప్రకాష్, సిబ్బంది ఉన్నారు.

## నర్సులకు యూనిఫామ్స్ పంపిణి



కేసముద్రం, మే 13, ప్రభాతవార్త

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఇనుగుర్తి పిహెచ్‌సిలో పని చేస్తున్న నర్సులకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం యూనిఫామ్స్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఏరా ్పటు చేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ ్మయ్యగౌడ్ మాట్లాడుతూ కరోనా లాంటి కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్యులు, నర్సులు తమ సేవలందించారని, వారంతా మానవ రూపంలో ఉన్న దేవతలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సంధ్య, మౌనిక, రైతు సమితి అధ్యక్షుడు దామెరకొండ ప్రవీణ్, కొమ్ము రాహుల్, మధు, రాము, రాజు, వెంకన్న, అశోక్, నర్సయ్య, దాసు, రాజు, ప్రశాంత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సువర్ణ లక్ష్మీదేవి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట



కేసముద్రం, మే 13, ప్రభాతవార్త

మండలంలోని దన్నసరి గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన సువర్ణ లక్ష్మిదేవి ఆలయంలో శనివారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. వేడుకలో పలు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులను అలరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటి భాధ్యుల ఆధ్వర్యంలో సర్పంచ్ కొ న్రెడ్డి శ్రీవాణిరవీందర్‌రెడ్డి దంపతుల చేతుల మీదుగా మహిళలకు చీరెలు పంపిణి చేసారు. కార్యక్రమంలో చింటాకుంట్ల వెంకన్న, వెంకటమల్లు, సూరయ్య, రవీందర్, శ్రీనివాస్, సుమన్, కరుణాకర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



దుగ్గొండి, మే 13, ప్రభాతవార్త

మండలంలోని జాఫర్‌పల్లి గ్రామానికి చెందిన మంచాల స్వామి కూతురు మంచాల సౌజన్య ఇటీవల మృతిచెందారు. శనివారం దుగ్గొండి మేస్త్రీ సంఘం ఆధ్వర్యంలో బాదిత కుటుంబాన్ని పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాదిత కుటుంబానికి రూపాయలు 7వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో జిల్లా అధ్యక్షుడు బోల్ల కొమురయ్య, జిల్లా కమిటీ మెంబర్ బొజ్జ సంపత్, గ్రామ అధ్యక్షుడు ముడుసు మొగిళి, ఉపాధ్యక్షుడు పులి రవి, కార్యదర్శి రమేష్, దాసరి రాజు, దాసరి రాంబాబు, యాపశెట్టి బాబు, ఎర్రల్ల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ
కర్ణాటక సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయఢంకా మోగించి మతతత్వ బీజేపీ పార్టీని మట్టికరిపించడంతో జనగామ జిల్లాకేంద్రంలో మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశానుసారం చౌరస్తాలో జనగామ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అవినీతి పాలనలో విసిగిపోయిన కర్ణాటక రాష్ట్ర ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని అధిక మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కేంద్రం, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అన ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, జిల్లా నాయకులు ఉడుత రవి, పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, మాజీ ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు జక్కుల వేణుమాధవ్, యువజన కాంగ్రెస్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు చింతకింది మల్లేశ్, జిల్లా అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు మజీద్, జాఫర్‌షరీఫ్, కట్టకృష్ణ, రంగురవి, పిట్టల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**– స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**
కర్ణాటక రాష్ట్రంలోజరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించిన సందర్భంగా శనివారం డివిజన్‌కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. ఈసందర్భగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు డివిజన్‌కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా, అవినీతి పాలనలో విసిగిపోయిన కర్ణాటక రాష్ట్ర ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని అధిక మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కేంద్రం, రాష్ట్రం లో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అన ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో చేపూరి చిరంజీవి, చింత ఎల్లయ్య, కోరుకొప్పుల మహేందర్, చింత జ్యోత్స్న, జిల్లా నాయకులు ఇనుగాల వెంకటేశ్వర్‌రెడ్డి, సింగపురం వెంకటయ్య, ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక




వసంత్, మండల నాయకులు నక్క పాపయ్య, రాజశేఖర్, నియోజకవర్గ సోషల్‌మీడియా ఇన్‌చార్జి రడపాక రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

**–పాలకుర్తిలో..**
కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఘనవిజయం సాధించడంతో శనివారం మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి మాట్లాడుతూ రాహుల్ గాంధీ జూడోపాదయాత్ర ద్వారా దేశంలో కాంగ్రెస్‌పార్టీ బలపడిందని ఆయన చేసిన పాదయాత్ర ద్వారానే ఈ రోజు కర్ణాటకలో ఘనవిజయం సాధించామని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో 90నుంచి వందసీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, కేంద్రంలో రాహులగాంధీ నాయకత్వంలో అధికారంలోకి రావడానికి కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రఘు జలగం కుమార్, నాగభూషణం, బొమ్మగాని మానస, భాస్కర్, హరీష్, ప్రభాకర్, రాజు, చంద్రయ్య, ఎల్లయ్య, సురేష్, అశోక్, మహేష్, ఆదినారాయణ, మహేందర్, యాకయ్య, శ్రీనివాస్, భిక్షపతి, సుధాకర్, శ్రవణ్, తిరుపతి, హతీరాం పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి



**పాలకుర్తి, మే13 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నెమురుగొమ్ముల శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మదార్, సర్పంచ్ వి.యాకాంతరావు, మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, నాయకులు అశోక్‌రెడ్డి, మాచర్ల ఎల్లయ్య, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సోని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు



**నర్సంపేట, మే 13, ప్రభాతవార్త**
ఉద్యోగ భద్రత కోసం ఉద్యమిస్తూ అసువులు బాసిన జూనియర్ పంచాయతీ కార్య దర్శి సోని పార్థీవ దేహానికి మాజీ శాసన సభ్యులు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షులు ఎడ్ల అశోక్‌రెడ్డి, గటిక అజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు జగన్, పట్టణ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ న్యూ కాకతీయ ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్‌కు ఎన్నికైన నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, అనంతరం ఎమ్మెల్యే నరేందర్‌కు గజమాల వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేముల భూపాల్, జడ్ఆర్‌సిసి మెంబర్ చింతాకుల సునీల్, లారీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# జై శ్రీరామ్ జై హనుమాన్ నామ స్మరణతో మారు మోగ్రిన గ్రామం



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
ఏటూరునాగారం మండల కేంద్రంలో ఎంతో భక్తిశ్రద్ధలతో హనుమాన్ దీక్ష చిన్నా, పెద్ద తారతమ్యం లేకుండా మండు వేసవిలో 41 రోజులు ప్రారంభించి స్థానిక రామాలయంలో కుటీరం ఏర్పాటు చేసుకొని దీక్షా సమయం అయిపోవడంతో శనివారం రోజున రామాలయంలో గురు స్వాముల రమేష్, చైర్మన్ గాడిచెర్ల సాంబయ్యలు ఉపవాసంతో పొద్దస్తమానం ఉండి సుమారు 200 మంది హనుమాన్ స్వాములకు ఇరుముడి కట్టి మండల కేంద్రంలో పుర వీధుల గుండ జై శ్రీరామ్, జై హనుమాన్ నామ స్మరణతో కొండగట్టుకు బయలుదేరారు. వారి వారి ప్రయాణాలకు స్వతంగా వాహనాలు సమకూర్చుకొని, దారి గుండా ఆయా దేవాలయాల్లో టెంకాయలు కొట్టి చివరికి క్లాస్ రోడ్డులోని హనుమాన్ దేవాలయంలో సేద తీరి, మొక్కుకొని ప్రయాణాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గంపల శివ, రమేష్, అనిల్, కాళ్ళ రాము, తదితర స్వాములు 200 మంది బయలుదేరి వెళ్లారు. కొండగట్టులో అంజన్న దర్శనం తర్వాత ఆయా ఆలయాలకు వెళ్లి జయంతి మరుసటి రోజు మాల విసర్జన చేస్తారు. స్వాములతో కుటుంబ సభ్యులు కూడా వెంట ఉండి సాగనంపారు.

# పేదల గోడు తీర్చి గూడునిచ్చి కన్నీళ్లు తుడిచిన సీఎం కేసీఆర్

- పేదింటి గుడిసెవాసుల కల సాకారం చేసిన నన్నపునేని
- లెనిన్‌నగర్‌లో గుడిసెవాసుల పట్టాలందించిన తూర్పు ఎమ్మెల్యే



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని గుడిసెవాసులు కాలనీలో గూడు పట్టాల పండగ వాతావరణం నెలకొన్నది. గుడిసెవాసుల ఎన్నో ఏండ్ల కల నేడు సాకరమైందని ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో గుడిసెవాసులను జీవో 58, 59 ద్వారా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పట్టాలనందించి హక్కుదారులను చేశారు. నియోజకవర్గంలోని 42వ డివిజన్ లెనిన్‌నగర్‌లో నేడు సంబరాలు అంబరాన్నంటాయి. తమ గోడు విని గూడు చక్కబెట్టేందుకు విచ్చేసిన ఎమ్మెల్యేకు బొట్టు పెట్టి, హారతులు ఇస్తూ, బతుకమ్మలతో స్వాగతం పలికి పూలు చల్లుతూ, కోలాటాలతో ప్రజలు తమ అభిమానాన్ని చూపించారు. జీవితంలో తమ కల సాకారం అయితుందో లేదో అని కన్నీళ్లు పెట్టుకున్న గుడిసెవాసులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారి కన్నీళ్లు తుడిచి నేడు వారి కల సాకారం చేస్తూ పట్టాలను అందిస్తూ వేళ గుడిసె వాసులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎమ్మెల్యే నన్నపునేని తాను మేయర్‌గా ఉన్నప్పుడు గుడిసెవాసులకు మాట ఇచ్చి వారి సౌకర్యాలు మెరుగుపరచడానికి వాడల్లో సీసీ రోడ్లు, ఇంటి నెంబర్, విద్యుత్, మిషన్ భగీరథ ద్వారా నీటి సదుపాయం ఏర్పాటు చేసి చెప్పిన మాట నిలబెట్టుకున్నారు. నేడు ఎమ్మెల్యేగా జీవో 58, 59 ద్వారా నిరుపేద గుడిసెవాసులకు పట్టాలను అందించి హక్కు దారులను చేయడమే దృఢ సంకల్పంతో అర్ధరాత్రులు సైతం వారితో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వారికి వివరించి తానే స్వయంగా మీ సేవ కేంద్రాన్ని గుడిసెలోకి తీసుకొచ్చిన తన వ్యక్తిగతంగా డబ్బులు వెచ్చించి దరఖాస్తులు చేయించి నేడు వారి స్థలాలకు, ఇండ్లకు వారికి హక్కుదారులు చేశారు. ఈ సందర్భంగా లెనిన్‌నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో లెనిన్‌నగర్ అధ్యక్షులు కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, 42వ డివిజన్ ఇంచార్జి మాజీ కార్పొరేటర్, పిఎసిఎస్ చైర్మన్ కేడల పద్మ జనార్దన్‌తో కలిసి నిరుపేదలైన 300 కుటుంబాలకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పట్టాలను అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, సోమిశెట్టి ప్రవీణ్, పల్లం పద్మ రవి, ఒని భాస్కర్, జడ్ఆర్‌సీ మెంబర్ చింతాకుల సునీల్, 58, 59 జీవో నిర్వాహణ బాధ్యులు దుబ్బ శ్రీనివాస్, మద్ది శ్రీనివాస్, కుడా డైరెక్టర్ మెడెం ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు కర్ర కుమార్, వివిధ డివిజన్ల అధ్యక్షులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాలనీ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.